# ధర్మశాల

........... ట్రస్ట్ ఛైర్మన్‌గారు ఎన్నో ప్రాజెక్టులు చెపట్టాలని ఉన్నా తగినన్ని నిధులు లేవని ఎప్పుడూ చెపుతుంటారు. నిశితంగా పరిశీలిస్తే, ట్రస్ట్ చేపడుతున్న నిర్మాణాలు, భవంతులు అమలు జరుగుటలేదనిపిస్తుంది. ఆమధ్య ప్రకటించిన 'ధర్మశాల' నిర్మాణం వెనుకకు వెళ్ళింది ఇట్టి పరిస్థితులో సోదరుడు వై.ఎస్.రావుగారు చేపట్టిన "ఆంధ్రవిశ్రాంతి భవనం" నిర్మాణం మనకు నిజంగా శభపరిణామం. శ్రీ రావ్ గారి విన్నపాన్ని మన్నించి, ఈ విశ్రాంతి భవనాన్ని యింకా విస్తరించటానికి కావల్సిన నిధులను సమకూర్చే ప్రయత్నం ప్రతి ప్రేమికుడూ చేయాలి. మనమంతా సహకరించి ఆ దిశగా ముందడుగువేస్తే మంచిదని నాకనిపిస్తుంది. దయచేసి, ఆలోచించి తగు విధంగా స్పందించమని మన తెలుగు వారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

**-కుప్పిలి సత్యనారాయణ, విశాఖ**

# MEHERABAD

## GENERAL INFORMATION



**For Hostel C&D Reservations, Contact**
Jal Dastoor, Hostel C&D Reservations, C/o Avatar Meher Baba Trust,Post Bag No.31, King's road, Ahmednagar- 414001, Maharashtra

**Meher piligrim Retreat:** Phone No.2548211
For MPR reservations,
Contact:Piligrim Reservations, Avatar Meher baba Trust, King's Road, Post Bag 31, Ahmednagar -Maharastra 414001,
Email: pimco@ambppct.org, Phone 0241-2548733

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009



# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి : 8 సంచిక: 02 హైదరాబాద్ 2009 జూన్ పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# మెహెరస్థాన్‌లో 84వ మౌన వార్షికోత్సవ ఏర్పాట్లు

మెహెరస్థాన్‌లో 84వ మౌన వార్షికోత్సవ సందర్భంగా విచ్చేసే బాబా ప్రేమికులకై తగిన ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు, మెహెరస్థాన్, వ్యవస్థాపకులు శ్రీ కోడూరి శివరామక్రిష్ణ ప్రసాద్, స్థానిక ధర్మశాల సొసైటి కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జూలై 9 సాయంత్రం నుండి జూలై 11 వరకు ధర్మశాల సొసైటి విచ్చేసే ప్రేమికులకు భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా, మౌనదినం రోజున బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో మెహెరస్థాన్‌లోని అవతారుని సమక్షంలో తమ పవిత్ర మౌనం పాటించవలసిందిగా శ్రీ వై.ఎస్.రావు (98481-11671 09011751910) కోరారు.

మరిన్ని వివరాలకు: మెహెరస్థాన్ ధర్మశాల ఫోన్ 08813-234312.

# హరిద్వార్ నుంచి పాదయాత్ర

అవతారుని నవజీవన యాత్ర ముగిసి 60 వసంతాలు నిండిన సందర్భంగా 2009 అక్టోబర్ 13, 14 తేదీలలో రెండ్రోజులపాటు హరిద్వార్ నుంచి డెహ్రాడూన్ వరకు సుమారు 60 కి.మీ. పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బాబా ప్రేమికులు డా॥ ఎస్.నరేంద్ర ప్రసాద్, హైదరాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నవజీవనంలో మెహెరుడు నివసించిన మెహెర్‌మాఫీ ప్రాంగణంలో చక్కని భవన నిర్మాణం చేపట్టి అక్టోబర్ 16 నాటికి ఒక దశాబ్ది నిండుతుంది. ఈ సందర్భాన్ని కూడా పురస్కరించుకుని అక్టోబర్ 15, 16 తేదీలలో, మెహెర్‌మాఫీలో రెండ్రోజుల ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. ఆసక్తిగల ఆరోగ్యవంతులైన బాబా ప్రేమికులందరూ ఈ నాలుగురోజుల మహత్తర కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకై Sri S.R. Sharma, Secretary, AMB New Life Trust, 1147, New Colony, Ballupur, DEHRA DUN - 248 001, Ph: 0135-2628206, 09897912907, email: srsharma46@gmail.com.

ఆసక్తిగలవారు రూ. 100/- ముందస్తు ఖర్చుల నిమిత్తం పంపవలసిందిగానూ, తమ ప్రయాణ వివరాలు త్వరలో పంపవలెనని నిర్వాహకులు కోరుతున్నారు.

# Young Adult Sahavas

2009 Youn\g Adult Sahavas ను మెహెరాబాద్‌లో 2009 జూన్ 29 నుండి జూలై 4 దాకా నిర్వహిస్తున్నారు. మరిన్ని వివరాలకోసం www.ambppct.org/events/sahavas.ph సందర్శించండి.





# బాబా సందేశం

మౌనం రెండు రకాలు. 1.బాహ్యంగా- నోరు మెదపకుండా మౌనం పాటించడం. 2. ఆంతరంగికంగా - మనస్సును కట్టడి చేస్తూ మౌనం పాటించడం.

పెదవులు మూసుకుని బాహ్య మౌనం పాటించడం తేలికైనదే. ఐతే, ఆంతరంగిక మౌనం చాలా కష్టం. ఆంతరంగిక మౌనంలో మనస్సును మౌనంగా ఉంచాలి. పెదవులు మూసేస్తే - అది బాహ్య మౌనం అవుతుంది. మనస్సుకు కూడా ఒక నాలుక వుంటుంది. అది నిరంతరం ఎడతెరిపిలేకుండా మాట్లాడుతుంటుంది. కాబట్టి మనస్సు యొక్క పెదవులను గట్టిగా మూసివేయాలి. మనస్సుని మౌనంగా వుంచడమంటే, మనస్సుతో ఎలాంటి ఆలోచనలు చేయకుండా ఉండటమే. మనస్సుని ఆలోచింపనీయకుండా చేయడం లేదా మనస్సుని ఏదో ఒక విషయంపైనే కేంద్రీకరించడం చక్కని ఔషదం .

-మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

# లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | మెహెర్‌బాబా మౌనం | 6-19 |
| 3. | లార్డ్ మెహెర్ | 20-23 |
| 4. | బాధ్యతల్ని విస్మరించరాదు | 24-26 |
| 5. | బాబా ప్రవచనాలు- స్వార్థం | 27-29 |
| 6. | బాటసారులు | 30-31 |
| 7. | మామాటలు | 32-33 |
| 8. | ఆంధ్రా రెస్ట్‌హౌస్ | 34 |
| 9. | మౌనవాణి | 35-37 |
| 10. | మెహెర్ శతకం | 38 |
| 11. | జీవిత సభ్యులు | 39 |


## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# పగడదిన్నె దశమ వార్షికోత్సవం

అవతార్ మెహెర్‌బాబా ఆధ్యాత్మిక కేంద్రం పగడదిన్నె క్యాంపు, సింధనూరు తాలూకా రాయచూరుజిల్లా కర్నాటక రాష్ట్రంలో అక్టోబర్ 24,25 తేదీలలో, శని,ఆదివారాలలో దశమ వార్షికోత్సవం, ప్రేమిక సహవాస్ జరుపుతున్నట్లు స్థానిక సెంటర్ కన్వీనరు శ్రీ వల్లూరి గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. .

మరిన్ని వివరాలకోసం వల్లూరి గాంధీ (09379075070) పగడదిన్నె క్యాంపు, లేదా ఫోన్ నెంబర్లు – 09902131172, 09845064723 సంప్రదించగలరు. హైదరాబాద్ నుండి సింధనూరుకు (300 కి.మీ.) అనేక ఆర్.టి.సి. బస్సులు వున్నాయి..

ఆంధ్ర ప్రాంతం వారికి అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో బళ్ళారి రైల్వే స్టేషన్ చేరి బళ్లారి నుండి సింధనూరుకు బస్సు (100 కిమీ)లో చేరుకోగలరు.

## తెట్టెకుంట సెంటర్

తెట్టెకుంట సెంటర్ 7 వ వార్షికోత్సవం జూన్ 13,14 తేదీలలో ఘనంగా జరిగాయి. శ్రీ బి. రామక్రిష్ణయ్య, హైదరాబాద్ సహవాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నుంచి బాబా ప్రేమికులు శ్రీ నోరి హనుమంతరావు, శ్రీమతి శివనాగేశ్వరి, శ్రీమతి పద్మావతి, శ్రీమతి కృష్ణవేణి, తదితరులు హాజరయ్యారు. శ్రీ సామల రాజమల్లయ్య, సిరిసిల్ల సభికులకు స్వాగతం పలికారు. భజనలు శ్రీ మల్లిక్ బృందం, శ్రీ కె.వ. రమణ, బాబా ప్రేమికులు శ్రీయుతులు గోదావరి ఖని, నిజామాబాద్, కరీంనగర్, తదితరులు భజన గీతాలు ఆలాపించారు. తెటెకుంట సెంటర్ అధ్యక్షులు శ్రీ డి. ప్రభాకర్ ఎన్నో వ్యయ భారాలకోర్చి సహవాస్ కార్యక్రమాలను చక్కగా రూపొందించారు.

– సంచారి....

## పోస్ట్ ఆలస్యమైతే

మీకు మెహెర్‌బాబా సంచిక పోస్ట్‌లో రావడంలో జాప్యమైతే, **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.







సంపాదకీయం

# మనస్సు - దేహం

1925 జూలై 10 – మౌనం పాటించడానికి ముందు అవతారుడు చేసిన మౌఖిక ఉపన్యాసాలలో ఇదే ఆఖరిది– చివరదీను.

**ఆ ఉపన్యాసం-**

"మానవుడు విసర్జించిన మలం ఎందుకు పనికిరాదు. పంది మాత్రమే దీన్ని తింటుంది. అదేవిధంగా, చనిపోయిన మృతదేహం నుంచి మానవ శరీరంలోని మాంసం ముద్దను తీసివేస్తే, కేవలం ఎముకలు మిగులుతాయి. వీటిని కుక్కలకు విసిరేస్తారు. •మనిషి యొక్క మనస్సు మాంసం ముద్దలాంటిది. మనిషి యొక్క దేహం, ఎముకల వంటింది.

ఒక వ్యక్తి మాంసాన్ని తిని, జీర్ణం చేసుకోగల్గుతాడు. అంటే దాని అర్థం అతను మాంసాన్ని ఉపయోగిస్తున్నట్లు. కానీ, ఎముకలు– తినలేనటువంటివి. వాటివల్ల ఉపయోగం లేదు. అందువల్ల ఎముకలను కుక్కలకు వేస్తున్నారు. అవి వాటిని నమిలి తింటున్నాయి. మనుష్యులు తమ మనస్సు గురించి శ్రద్ధ వహించాలి. ఎందువల్లనంటే అది మాంసం ముద్దలాంటిది కాబట్టి. తన మనస్సును నిర్ణీత మార్గాలగుండా ప్రయాణించేలా మనస్సుకు తగిన శిక్షణ ఇవ్వాలి. ఈ భౌతిక దేహాన్ని భద్రపరచలేం. ఏదో ఒక రోజున వదిలి వెయ్యాలి. ఈ విషయాన్ని మరింత వివరంగా చెప్పాలంటే– చేతి వేలు తెగినా, కాలు విరిగినా, బాధపడాల్సిన పన్లేదు. రోధించాల్సిన అవసరం లేదు. ఎందువల్లనంటే, ఏదో ఒక రోజున ఈ భౌతిక దేహం మొత్తాన్ని పనికిరానిదని వదిలేయాల్సిందే కదా! అందువల్ల, మానవుడు తన మనస్సు గురించి అత్యంత శ్రద్ధ తీసుకోవాలి. అది ఎంతో అతనికి ఉపయోగపడుతుంది. మనస్సును అదుపులో ఉంచుకొని సన్మార్గంలో ప్రయాణించేలా చేయాలి. మనస్సుని ఎప్పుడూ తనిఖీ చేసుకుంటూ, సక్రమంగా ఉపయోగించుకోవాలి.

మానవుడు ఏదో ఒక రోజున పరిత్యజించాల్సిన ఈ దేహాన్ని, ఎందుకు ఉపయోగించాలి. ముగ్గురి కోసం వాడాలి. వారే భగవంతుడు, గురువు, తోటివారు. ఈ దేహం అలసి సొలసి నశించి పోతుంది– ఈ దేహం ఎన్నో బాధలు తెచ్చిపెడుతుంది– అయితే ఏమిటి? శరీరంతో ఉన్న ప్రాణిగా మనిషి బాధలు అనుభవించి తీరాలి. మానవ దేహంలో ప్రాణం ఉన్నంతవరకూ, శరీర అవయాలన్నీ ఆధీనంలో ఉన్నంత వరకూ, మనిషి తన శక్తియుక్తులను మంచి పనుల కోసం వినియోగించాలి."

# మెహెర్‌బాబా మౌనం

-మల్లాది కృష్ణానంద్

**మె**హెర్‌బాబా ప్రేమికులందరికీ 2009 జూలై 10 చాలా పవిత్రమైన రోజు.



జూలై 10 వ తేది ఈ దఫా శుక్రవారమయింది.

1925 జూలై 10 వ తేదీ నుంచి బాబా మౌనం ప్రారంభించారు. ఆనాడు కూడా శుక్రవారం అయ్యింది.

జూలై 10 న బాబా ప్రేమికులందరూ బాబా నామం స్మరిస్తూ మౌనంగా వుంటారు.

చాలామంది బాబా ప్రేమికులు ఆ రోజున బాబా సమక్షంలో గడిపేలా, బాబా సమాధివున్న అహ్మద్‌నగర్ జిల్లాలోని మెహెరాబాద్‌కు వెళ్తున్నారు.

కొన్ని లక్షలమంది బాబా ప్రేమికులు ఆ రోజున కఠిన మౌనంలో వుంటారు.

ఇది బాబా తన ప్రేమికులకు ఇచ్చిన ఆదేశం.

పాఠకులకు తెలుసు - మెహెర్‌బాబా 1925 జూలై 10వ తేది నుంచి మౌనంలో వున్నారు.

అప్పటికి బాబా వయస్సు 30 సంవత్సరాలు.

మెహెర్‌బాబా 1894 ఫిబ్రవరి 25 న పూనేలో జన్మించారు.

ఆ రోజుల్లో మెహెర్‌బాబా ఎదుటివారు సమ్మోహితులయ్యేలా చమత్కారంగా





మాట్లాడేవారు.

స్వయంగా డోలక్ వాయిస్తూ, అద్భుతంగా ఘజల్సు గానం చేశేవారు.

అనర్గళంగా ఆయన చెప్పే అనేక ఆధ్యాత్మిక విషయాలు వినడానికి ఎందరో బాబా చుట్టూచేరి కూర్చుని శ్రద్ధగా ఆలకించేవారు.

ఐతే, 1925వ సంవత్సరం తొలినాళ్ళనుండీ, బాబా తన సన్నిహితులతో తరచు తాను త్వరలో మౌనం ప్రారంభించనున్నానని అనేకమార్లు ప్రకటించారు. బాబాచేసే ఈ ప్రకటలోని మర్మం ఆయన శిష్యులకేమి బోధపడలేదు. ఒకసారి బాబా తన మౌనం గురించి చెప్తుంటే, బాబా నీవు మౌనంపాటిస్తే, నీవు నిత్యం చెప్తున్న అనేక సత్యాలు ఎవరు చెప్తారు. దయచేసి మౌనం పాటించవద్దని ఆయన శిష్యులు ప్రాధేయపడ్డారు. అందుకు బాబా ...

నేను బోధించుటకు రాలేదు. నేను మేల్కొల్పుటకు వచ్చానని ప్రకటించారు.

**I have Come not to teach - But to Awaken -**

ఆ తర్వాత, తన మౌనం ప్రారంభదినాన్ని 1925 జూలై 10వ తేదీగా ముందుగానే ప్రకటించి, ఆనాటినుండి బాబా కఠిన మౌనంలోనే వున్నారు.

1925 జూలై 10వ తేది శుక్రవారం అయ్యింది.

ఆ రోజున బాబా ఉదయాన్నే 5 గంటలకల్లా స్నానాదికాలు పూర్తిచేసి మండలివారి బాగోగులు కనుక్కున్నారు.

బాబా మండలివారు ఏమనుకున్నారంటే, బాబా మౌనంలో వుంటున్నారు కాబట్టి తమని ఇక పట్టించుకోరులే అనుకున్నారు. ఐతే వారి ఆలోచనలకు వ్యతిరేకంగా, బాబా ఎప్పటిలాగానే అందరినీ పేరుపేరున పలకరించారు. వారేంచేస్తున్నది వాకబు చేశారు. స్కూలు పిల్లల గురించి, టీచర్లు పాఠాల గురించి, పిల్లల ఆరోగ్యం, మండలివారికి అప్పచెప్పిన పనులు ఇలా ఒకటేమిటి నిత్యం బాబా వేసే ప్రశ్నల్లో ఎలాంటి మార్పులేదు.

మార్పు ఎటొచ్చీ ఈ వేళ బాబా మౌనంగా కాగితంపై రాసి అడిగారు.

ఇలా మొదలయిన అవతారుని మౌనం ఆయన భౌతిక శరీరం త్యాగం చేసేదాకా కొనసాగించారు.

మౌనంగానే బాబా 13సార్లు విదేశీ ప్రయాణాలు చేశారు. భగవద్వచనం, సర్వం - శూన్యం, అనేక ప్రవచనాలు గ్రందస్థం చేశారు.



బాబా తన మౌనం గురించి పలు సందర్భాలలో ప్రస్తావిస్తూ.......నేనేప్పుడూ మౌనంగా లేను. మీ హృదయాంతరాలతో నేను నిరంతరం మాట్లాడుతూనే వున్నానన్నారు.

God has been everlastingly working in silence, unobserved, unheard, except by those who experience His infinite silence.

Drown all sound in My silence to hear my word...

Come prepared to receive not so much of my words, but of my silence.

## మెహెర్‌బాబాకు రెండుసార్లు కారు ప్రమాదాలు జరిగాయి.

మొదటిసారి–. అమెరికాలోని ఒక్లహామా ప్రాంతంలో, రెండవసారి మహారాష్ట్రలోని సతారా (పూనే) దగ్గర ఘోర ప్రమాదాలు జరిగాయి. ఈ భయంకర ప్రమాదంలో బాబా కాలికి, తుంటికి ఫ్రాక్చర్ అయ్యింది. బాబాకు ఆపరేషన్ చేయ్యాల్సివచ్చింది. ఆ అపరేషన్ సమయంలో కూడా బాబా తన మౌనం విడనాడలేదు. అమితమైన బాధను మౌనంగా అనుభవించిన అవతారుడిని చూసి అటు అమెరికాలో, అలాగే మనదేశంలోని వైద్యులు అమితాశ్చర్యపడ్డారు. సాధారణ మానవులు మౌనంగా ఇంతటి బాధను భరించలేరని డాక్టర్లు అన్నారు.

1925 నుంచి 1954 దాకా బాబా అక్షరఫలకం సహాయంతో తన మౌనం కొనసాగించారు. ఆ తర్వాత, అక్షరఫలకం కూడా వదలి, కేవలం సంజ్ఞలతో తన సందేశాలు ఇచ్చారు.

బాబా మండలి సభ్యులు, మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహితుడైన ఏరుచ్ జెస్సావాలా బాబా మౌనం గురించి ప్రస్తావిస్తూ, మండలి సభ్యులం కూడా బాబా మౌనం ఎప్పుడు విరమిస్తారని తరచు అడుగుతుండేవారమన్నారు.

అయితే, 1954లో ఒకసారి ఇలానే అడిగేసరికి, అకస్మాత్తుగా నేనిక ఈ అక్షరఫలకం కూడా వుపయోగించనన్నారు. మేమయితే, బాబా మౌనవిరమణ చేయబోతున్నారేమో అనుకున్నాం

కాని అలా జరగలేదు.





బాబా అక్షరఫలకం వదలి తన మౌనాన్ని సంజ్ఞలతో కొనసాగించారు.

ఏరుచ్ ఇంకా ఏమంటారంటే,

All HE would say, refering to His silence, was, What a binding it is" but it was a binding with a purpose - for our sake.

My silence must break, there is no escape for it. I shall not lay down my body until I have given the Word to the world.

Things that are real are always given and received in silence....

ఐతే బాబా మౌనం ఎందుకు ప్రారంభించారు. ఎప్పుడు మౌన విరమణ చేస్తారు. ఇలా బాబా మౌనంకు సంబంధించి ఎందరో అవతారుడినే నేరుగా ప్రశ్నించారు.

1930 దశకంలో బాబా విదేశీ పర్యటనలో కూడా ఎందరో విదేశీయులు, పత్రికా విలేఖర్లు తరచు తరచి తరచి బాబా మౌన విరమణ గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నించారు. వీరందరి ప్రశ్నలకు సమాధానంగా బాబా ఇలా చెప్పారని మరో సందర్భంలో ఏరుచ్ అన్నారు.

కోపం వచ్చినప్పుడు ఎందుకు అలా ఎదుటి వ్యక్తిపై గట్టిగా అరుస్తారు అని బాబా మమ్మల్ని ప్రశ్నించారు.

కోపం వచ్చినప్పుడు ఎదుట వ్యక్తి హృదయంలోనుంచి దూరమవుతాడు. కోపం పెరిగేకొద్దీ, ఆ వ్యక్తుల మధ్య దూరం పెరుగుతూపోతుంది. ప్రేమ కరవౌతుంది. అందుకే ఒకరిపై మరొకరు గట్టిగా వాదులాడుకుంటారన్నారు బాబా.

ఆదే మరో ఇద్దరు ప్రేమికులయితే ఎలా మాట్లాడుకుంటారు. మృదువుగా, సున్నితంగా వారి సంభాషణ వుంటుంది కదా అని బాబా అన్నారు.

వారిద్దరి మధ్య ప్రేమ పెరిగేకొద్దీ వారి మాటల్లో మృదుత్వం పెరుగుతుంది. ప్రేమ మరీ పెరిగితే వారి మధ్య మాటల అవసరమే తగ్గుతుంది అని బాబా వివరించారని బాబా మౌన విశిష్టతపై ఏరుచ్ క్లుప్తంగా ముగించారు.

బాబా తన ప్రేమికులకు వారి శ్వాసకన్నా దగ్గరగా వుంటారని, వారి హృదయాలతో నేరుగా ఆయన నిరంతరం మాట్లాడుతూనే వుంటారని, బాబా మౌనంగా ఎప్పుడూలేరని ఏరుచ్ స్పష్టం చేశారు.

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో జరిగిన ఒక సంఘటనను ఏరుచ్ ఇలా చెప్పారు.

# ఆంధ్రా పర్యటనలో

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనకై వచ్చినప్పటి సంఘటన ఇది.

బాబా దర్శనార్ధం ఎందరో స్థానికులు బారులుతీరి వున్నారు. వారిలో కొందరికి తమ గోడు బాబాకు వినిపించుకోవాలని, కొందరికైతే బాబా మౌనం గురించి అడిగి తెలుసుకోవాలని, మౌనంపై బాబాని ప్రశ్నించాలని... ఇలా ఒక్కొకరికి ఒక్కో రీతి అన్నట్లు బాబానుండి తగిన సమాధానం పొందాలన్నది వారి వారి ఆలోచనలున్నాయి.

ఇదిలావుంటే, బాబా మాలో ఒకరి చేత మైకులో అనౌన్సు చేయించారు. అదేమనంటే, , ఎవరికైతే సందేహాలు, సమస్యలు మరిఇతర విషయాలు బాబాను అడగదల్చుకున్నారో, వారందరూ కూడా ఆ విషయాలన్నింటినీ ఒక కాగితంపై రాసి ఇవ్వమని విజ్ఞప్తి చేశాం. తమ ప్రశ్న లేదా సమస్యతోపాటు, వారి వారి పోస్టలు అడ్రస్సు ఇస్తే అందరికీ బాబా సమాధానాలు మెహెరాబాద్‌కు చేరుకోగానే పంపుతామని మైకులో అనౌన్సుమెంటు బాబా ఆదేశాలుగా చేశాం. తెలుగువారు చైతన్యశీలురు కదా....

ఎందరో స్థానికులు తమ సమస్యలు, అనుమానాలు ఇతరత్రా కాగితాలపై రాసి ఇచ్చారు. మా బృందంలోనేవున్న హమీర్‌పూర్ బాబా ప్రేమికుడు పుకార్‌జీకి, స్థానికులు బాబాకోసం ఇవ్వనున్న చీటీలు- కాగితాలు అందుకునే బాధ్యత బాబా అప్పగించారు.

మేము మెహెరాజాద్‌కు తిరిగి వెళ్ళగానే, బాబా వుకార్‌జీని పిలిచి ఆంధ్రా పర్యటనలో అందుకున్న కాగితాలు తీసుకురమ్మనమన్నారు.

సమాధానాలు పంపాలి కదా? మరి. పూకార్‌జీ బాబాతో ఏమన్నారో తెలుసాండి....

బాబా నా దగ్గర ఆంధ్రాలో అక్కడవారిచ్చిన కాగితాలు ఏమీ లేవని చెప్పాడు. ముందుగా చాలామంది వారి సమస్యలు రాసి,వారి అడ్రస్సులతో సహా ఇచ్చారు. ఐతే, కొందరు కొన్ని గంటల్లో, మరికొందరు ఆ మర్నాడు వారిచ్చిన కాగితాలు తీసుకుని, మాకు సమాధానం బాబానుండి దొరికిపోయిందని చెప్పి, ఎవరి కాగితాలు వారు తీసుకునివెళ్ళిపోయారని, పుకార్‌జీ బాబాకు వినయంగా చెప్పాడు. ప్రస్తుతం తన దగ్గర ఆంధ్రాపర్యటనలో అక్కడివారిచ్చిన కాగితాలు ఏమీలేవన్నాడు...

బాబాకూడా ఏమీ ఎరుగనట్లు, ఓహో...అలాగా? అని నవ్వుతూ... మాకేసి క్రీగంట చూశారు.అవతారుడు ఎన్నడూ మౌనంగా లేడు. ఆయన నిరంతరం తన వారందరితో నేరుగా మాట్లాడుతునేవున్నాడని ఏరుచ్ బాబా మౌనంపై వివరించాడు.

THE ANCIENT ONE
A Desciple's Memoirs of Meher Baba. edited by Naosherwan Anzar.







# మౌన విశిష్టత

**-చాగంటి అఘోరపతి, విజయనగరం**

మౌనమే భగవంతుడు. భగవంతుడే మౌనము. సకల సృష్టి మౌనం నుండే ఆవిర్భవించింది. బాబా ఇలా అన్నారు. "యదార్ధమైన విషయములు మౌనములోనే స్వీకరించబడతాయి. మౌనంలోనే ఇవ్వబడతాయి". ఇంకా ఇలా అన్నారు. నా మౌనమే మాట్లాడలేకపోతే మాటలతో పని ఏమిటి అన్నారు.

బాబా తన శిష్యులతో తాను జూలై 10 1925 నుండే మౌనం ప్రారభిస్తానని చెప్పినపుడు శిష్యులు "బాబా నీవు మౌనంగా ఉంటే మాకు ఎవరు బోధలు చేస్తారు అన్నారు. దానికి బాబా అన్నారు.

"నేను బోధించుటకు రాలేదు. మేల్కొల్పుటకే వచ్చాను అన్నారు. బాబా మౌనంతోనే మన హృదయములను మేలుకొలుపుటనే- ఆత్మజాగృతి కలిగించుటకొరకె వచ్చారు.

బాబా తన విశ్వసందేశంలో ఇలా చెప్పారు నేను యుగ యుగములుగా అనేక బోధలు చేసేను. ఆ బోధలు మానవాళి పెడచేవిని పెట్టారు. ఆ బోధనలు అర్ధంచేసుకోలేక అపహస్యం అయ్యాయి. అందుచేత ఈ అవతారములో మౌనం దాల్చాను అన్నారు.

నేను గత అవతారములో చేసిన బోధనలు ఆచరణలో పెట్టవల్సిన సమయం ఆసన్నమైనది. ఆచరణంలో పెట్టండి అన్నారు.

ప్రపంచంలో మనకు వచ్చిన నష్టాలు, చింతలు అధికమైన ఆలోచనల వలనే వస్తాయి. కాబట్టి ఆలోచనలు అదుపులో పెట్టుకొని మనస్సుని ఉపశమింప చెయ్యండి. మానవుడు భగవంతుడు కావాలి. ఆలోచించే మనస్సు కలవాడే మానవుడు.

ఆలోచనలు ఎక్కువయితే పిచ్చివాడు అవుతాడు. మనస్సు వేగం తగ్గిస్తే మస్తు అవుతాడు. మనస్సు అగిపోతే భగవంతుడౌతాడు అని బాబా అన్నారు.

అందుచేత మనస్సులో ఆలోచనలను తగ్గించుకోవాలి. సాధ్యమయినంతవరకు మౌనంగా ఉంటే మంచిది.



# అవతార్ మెహెర్‌బాబా మౌనము

**- పి. గణపతిరావు, హైదరాబాద్**

మెహెర్‌బాబా తాను ఒక సంవత్సరముపాటు మౌనము పాటిస్తానని, ఆ సమయములో ఎవ్వరితోను మాట్లాడనని 4-6-1925న మెహెరాబాద్‌లో ప్రకటించారు. అందుచేత అందరిని తన పాదాలను గట్టిగా పట్టుకొని వుండమన్నారు. ఎవ్వరైతే చివరి వరకు నన్ను అంటిపెట్టుకొని వుంటారో వారు అమితముగా లబ్ధిపొందుతారని చెప్పారు. తాను 10-07-1925 నుండి మౌనము పాటిస్తానని 26.6.25న ఒక ప్రకటన చేశారు. బాబా తన మౌనానికి కారణాలు 9-7-25న ఈ విధముగా విశదపరిచారు.

ఒక కారణము హజరత్ బాబాజాన్‌కు సంబందించినది. అధికమైన ఆధ్యాత్మికార్యక్రమము చేయుటకు నేను విధిగా మౌనము పాటించవలసియున్నది. దాని పర్యవసానముగా బాబాజాన్ సమీప భవిష్యత్తులో తన శరీరాన్ని వదిలివేస్తుంది. తనంతటతానుగా విధించుకున్న ఈ మౌనము ప్రపంచ భవిష్యత్తుకు సంబంధించినది అన్నారు. మతపరమైన యుద్ధములు మరియు సహజసిద్ధమైన సంక్షోభములు జరుగుతాయి. ఈ సంఘటనలవల్ల లక్షలాది ప్రజలు తమ రక్తాన్ని సాధారణముగా ప్రపంచ మంతటలోన ప్రత్యేకించి ఇండియాలోను చిందిస్తారన్నారు. ఆ పిదప ప్రపంచములోనికి శాంతి, సహోదరత్వము తిరిగి వెల్లివిరిస్తుందని వివరించారు బాబా. మౌనముగానె తన నిత్యకృత్యములు యధావిధిగా కొనసాగించారు.

బాబా 1932 మే నెలలో అమెరికాలోని న్యూయార్కు, కాలిఫోర్నియా, హాలీవుడ్ మొదలగు ప్రదేశాలను సందర్శించారు. న్యూయార్కు నగరములో బాబా బస చేస్తూ తాను కొద్ది రోజుల పాటు కాలిపోర్లియా వెడతానని, అచ్చట నుంచి ఆధ్యాత్మిక కారణములచేత తూర్పుదేశమునకు ఒక్కరోజు గురించి వెళ్ళి జూన్ మాసాంతమునకు కాలిపోర్నియా తిరిగి వచ్చి జూన్ 29 నాడు మాట్లాడతానని ప్రకటించారు. ఒకవేళ తిరిగి వచ్చుటలో ఆలస్యము జరిగితే జూలై 13న మాట్లాడతానన్నారు. ఆ తరువాత జూన్ 4వ తేదీన బాబా తాను మౌనవిరమణ చేసేముందుగా చైనాకు వెళ్ళడము ఆవశ్యకమైనదని వెల్లడిచేసారు. తిరగి వచ్చిన పిదప, 13 జూలైన హాలివుడ్ ప్రాంతములో మౌనవిరమణ చేస్తానని ప్రకటించారు. ఆ పిదప బాబా తాను మౌనవిరమణ గావించుటకు ఇంకా పరిస్థితులు పరిపక్వత చెందలేదన్నకారణము చేత ముందుగా ప్రకటించినట్లుగా కాకుండా, మౌనవిరమణను నిలిపివుంచుటకు నిర్ణయించారని కాలిపోర్నియాలో జూలై 14న పత్రికాముఖముగా తెలియపరచారు. అప్పటికే బాబా ఏడు సంవత్సరాల నుండి మౌనములోవున్నారు. తరువాత కూడ బాబా మౌనమును కొనసాగిస్తూనే వున్నారు.

మౌనంలోనే తన ప్రేమికులతో నిత్యం మాట్లాడుతున్నాడు. ఇది ఆయన భక్తుల అనుభూతి.

# మౌనావతారుని హృదయ భాష

**-నోరి హనుమంతరావు. కోఠి సెంటరు. హైదరాబాద్**

ఆ రోజు పూనే నగరంలో గురుప్రసాద్ ప్రాంగణంలో బాబా దర్శనమిస్తున్నారు.

1-11-1962 నుండి 4-11-1962 దాకా బాబా గురుప్రసాదులో ప్రాక్ పశ్చిమ సమావేశం నిర్వహించారు.

ఆ నాలుగు రోజుల్లో ఒకరోజున మా అమ్మమ్మ - వృద్ధురాలు బాబా దర్శనార్థం క్యూలో నిల్చుంది.

ఆమె సత్తెకాలపు మనిషి.

పెళ్లైన స్త్రీలు పర పురుషునికేసి చూడటం కూడా తప్పుగా భావించే సనాతన, సాంప్రదాయ కట్టుబాట్లును పాటించే కాలానికి చెందింది అమె.

ఐతే, బాబా సనాతనుడైనా, అధునిక యుగ ధర్మాననుసరించి తన దర్శనార్థమై వచ్చినవారిలో స్త్రీ పురుష భేదం లేకుండా బాబా ప్రతి ఒక్కరి ముఖాన్ని తన మృదు మధుర లేత తమలపాకులాంటి చేతులతో నిమిరి, వారి భృకుటిని ముద్దాడుతున్నతీరును గమనించిన మా అమ్మమ్మకు, బహు ఎబ్బెట్టుగానూ, ఇబ్బందికరంగానూ తోచింది.

ఆమె క్యూలో నిలుచుందేమో, బయటకు రాలేని పరిస్థితి.

క్యూ ముందుకు సాగుతూ, బాబాకు దగ్గరగా వెడుతున్న కొద్దీ, ఆమెకు టెన్షన్ పెరిగి ముఖాన్న ముచ్చెమటలు పోసాయి.

ముందర వెనుక భాషేతరులున్నారు. తన మనస్సులోపడుతున్న బాధ చెప్పుకుందామన్నా తెలుగు తప్ప వేరే భాష రాదు.తనకు బాబాకు మధ్య ఇక ఇద్దరేవున్నారనగా ఆనాటి ట్రస్టు చైర్మన్, తాడిమేటి కుటుంబశాస్త్రి గారు వచ్చి,

**అమ్మా - నీవు కేవలము బాబా పాదాలు మాత్రం స్పృశించి దణ్ణం పెట్టుకుని వెళ్ళాలని బాబా చెప్పమన్నారని** చెప్పగా, ఆవిడకు కల్గిన ఊరట అనూహ్యం.అంతవరకూ బరువుగావున్న ఆమె మనస్సు తేలికపడింది. ఆమె తన అంతరంగంలో పడిన ఆవేదన, పెదవివిప్పి చెప్పలేని ఆమె పరిస్థితిని ఎరిగిన అవతారుడు ఆమెకు ఊరటకలిగించాడు.

ఆ దరిమలా, అందరి మనస్సులను, హృదయములను ఎరిగిన శరీరధారియైన పరమాత్మగా మెహెర్‌బాబాపట్ల ధృఢ విశ్వాశం ఆమెలో మరింత పెరిగి తన శేష జీవితం గడిపింది. ●

# మౌనం

ప్రియతముడైన భగవంతుని ప్రేమికులారా! బాబా ప్రేమికులారా! 10-7-2009 అవతార్ మెహెర్‌బాబా 84వ మౌన వార్షికోత్సవమును, పూర్ణ విశ్వాసముతోను, భక్తితోను జరుపుకుందాము. ఆయన కృపాశీస్సులను, కోరుకుంటూ 9.7.2009 అర్ధరాత్రి నుండి 10.7.2009 అర్ధరాత్రివరకు, ఆయనను హృదయపూర్వకంగా స్మరించుకుంటూ సంపూర్ణ మౌనమును పాటిద్దాము. ***-కె. కనకయ్య, గుంటూరు***

# నిజామాబాద్‌లో.....

నిజామాబాద్‌లో 2009 డిశంబరులో మెహెరుని రెండ్రోజుల సహవాస్ నిర్వహిస్తున్నట్లు శ్రీ ఎ. జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వినరాలు వచ్చే సంచికలో....

# మెహెర్‌బాబా

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక సభ్యత్వం రూ.100/-, జీవిత సభ్యత్వం రూ.1000/- (రెండు విడతలలో) చెల్లించి పత్రికను ప్రోత్సహించవలసింది. పత్రిక ప్రతినెలా 20వ తేదీలోపల పోస్టు చేయబడుతుంది. కాగా, ప్రతినెలా 25వ తేదీలోగా మెహెర్‌బాబా మాసపత్రిక మీ ఇంటికి నేరుగా చేరుతుంది. ఏ కారణంగానైనా పత్రిక రావడం జాప్యమైతే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





# బాహ్య - అంతరంగిక మౌనం



**మౌన దిన సందర్భంగా-మెహెర్‌బాబా ఇచ్చిన సందేశం**

**(డా.బి.కేశవరావు, విజయవాడ)**

మెహెరాబాద్‌లో 1943 మే 17,18 తేదీలలో మెహెర్‌బాబా కొంతమంది ప్రేమికుల్ని 12 గంటలపాటు కఠినమౌనం పాటించమని ఆదేశించారు.

ఈ మేరకు ముందుగా 1943 మే 15 నుండి 19 వరకూ మెహెరాబాద్‌లో ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి మన దేశంలోని పలు ప్రాంతాలనుండి 125 మంది బాబా ప్రేమికులు హాజరయ్యారు. వీరందరూ మే 15న ఆదివారం ఉదయం 6.30కల్లా సిద్ధమై బాబా ఎదుట హాజరయ్యారు.

1943 మే 15 నుండి జూన్ 14 దాకా బాబా తన ఆధ్యాత్మిక కార్యక్రమాల దృష్ట్యా చాలా ముఖ్యమైన రోజులన్నారు.ఈ నెల రోజులు తన ప్రేమికులందరూ తాను ప్రత్యేకంగా రూపొందించిన కొన్ని నియమాలను తు.చ. తప్పక పాటించాలన్నారు.

ఇలా విచ్చేసిన ప్రేమికులందరికీ దిగువ మెహెరాబాద్‌లో బస ఏర్పాటుచేశారు.

మే మాసం. మండుటెండాకాలం. ఎగువ మెహెరాబాద్‌లోని బాబా సమాధిలో బాబా రాత్రిపూట విశ్రాంతి తీసుకున్నారు.

ఈ ఐదురోజుల ప్రత్యేక సమావేశ సమయంలో ప్రేమికులకు ఒంటిపూట ఉపవాసంలాగా - మధ్యాహ్నం భోజనం,రాత్రిళ్ళు టీ మాత్రం ఇచ్చారు.

**మే 15 రాత్రి 7.30 నిముషాలు.**

బాబా సమాధి ప్రాంగణంలో ప్రేమికులందరూ బాబా సమక్షంలో హాజరయ్యారు.

బాబా వారందర్నీ ఉద్దేశించి ప్రసంగించారు.

ఆ ప్రసంగంలో ఎన్నో హాస్యపు జల్లులు కురిపించారు. అనేక ఆధ్యాత్మిక విషయాలు వినిపించారు. తన ప్రేమికులు చెప్పిన హాస్య కథనాలు, ఘజల్సు ఆలాపనలను

ఆనందంగా బాబా ఆస్వాదించారు.

**ఈ ఐదు రోజుల సమావేశం గురించి బాబా ప్రస్తావిస్తూ......**

| | | |
|---|---|---|
| 1943 మే 16 | మెహెర్ - రాజ్ -కి రాత్ .. | The Night of significance – సార్ధకత కల్గిన రాత్రి |
| మే 17 - | కట్ల-కి రాత్ | the Night of suffering బాధామయ రాత్రి |
| మే 18 - | కర్బాలా - | the Night of slaughter కసాయివధ- జరిగే రాత్రి |
| మే 19 – | the Night of God | విందు, వినోదభరిత రాత్రి |

మే 16, ఆదివారం, ఉదయం 10 గంటలకు బాబా సమక్షంలో సమావేశమైనప్పుడు **మౌనం** దాని విశిష్టతపై బాబా ఇలా చెప్పారు. ముందుగా, ప్రేమికులనందర్నీ తాను చెప్పబోయే విషయాలన్నింటినీ శ్రద్ధగా ఆలకించమన్నారు.

మే 18వ తేదీన 12 గంటలుపాటు మౌనం పాటించాలన్నారు. ఈ 12 గంటల మౌనం పన్నెండు వందల రోజులపాటు మౌనం పాటించడంతో సరిసమానమౌతుందని బాబా అన్నారు.

ఈ మౌనం రెండు రకాలన్నారు.

1. బాహ్యంగా - నోరు మెదపకుండా మౌనం పాటించడం.
2. ఆంతరంగికంగా - మనస్సును కట్టడి చేస్తూ మౌనం పాటించడం.

పెదవులు మూసుకుని బాహ్య మౌనం పాటించడం తేలికైనదే.

ఐతే, ఆంతరంగిక మౌనం చాలా కష్టమని బాబా అన్నారు.

తన ఉద్దేశ్యం ఏమిటో చెప్తూ, ఆంతరంగిక మౌనంలో మనస్సును 12 గంటలపాటు మౌనంగా ఉంచాలన్నారు. నాలికతో మనం మాట్లాడతాం. పెదవులు మూసేస్తే - అది బాహ్య మౌనం అవుతుంది.

మనస్సుకు కూడా ఒక నాలుక వుంటుంది. అది నిరంతరం ఎడతెరిపిలేకుండా మాట్లాడుతుంటుంది.

మనస్సు తన మానాన తాను అలా తన పనేదో చేసుకుపోతుంటే - మనస్సు మాట్లాడుతున్నట్లేనని బాబా అన్నారు. కాబట్టి మనస్సు యొక్క పెదవులను గట్టిగా మూసివేయాలన్నారు బాబా.

12 గంటలపాటు మనస్సుని మౌనంగా వుంచడమంటే, మనస్సుతో ఎలాంటి







ఆలోచనలు చేయకుండా ఉండటమే.

కానీ అది చెప్పినంత సులువైంది కాదని బాబా అంటూ - కేవలం 12 సెకండ్లు మనస్సును మౌనంగా ఉంచడం దుర్లభం అని అన్నారు. ఎవరైనా మనస్సుని 12 సెకండ్లు మౌనంగా ఉంచగల్గితే, వారు ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నతిని పొందినవారుగా అర్ధం చెప్పుకోవచ్చని బాబా అన్నారు.

మీలో చాలామందికి అప్పుడప్పుడు, క్షణకాలం స్తంభించినట్లౌతుంటుంది. ఐతే అది మనస్సుని నియంత్రించినట్లు కాదన్నారు.

మనస్సుని ఆలోచింపనీయకుండా చేయడం లేదా మనస్సుని ఏదో ఒక విషయంపైనే కేంద్రీకరించడం - ఈ రెండూ ఒక్కటేనన్నారు. మనస్సులో ఎలాంటి ఆలోచనలురాకుండా నియంత్రించడం కష్టమైతే, ఏదేని ఒక లక్ష్యంవైపు మనస్సుని లగ్నంచేయడం చక్కని ఔషదం అని బాబా సూచించారు.

నేను చెప్పినట్లు చేయండి. అందువల్ల మీకు మంచి జ్ఞానం, నా భవిష్యత్ కార్యక్రమాల్లో మీరెలా పనిచేయాలనే విషయం బోధపడుతుందన్నారు. .

కాబట్టి రేపు అంటే - మే 17న, ఆ మర్నాడు - మే 18న నేను చెప్పినట్లు మౌనం పాటించమన్నారు.

**మే 17న బాహ్య మౌనం ప్రారంభించండి.** ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా మౌనంలోనే ఉండమన్నారు. మౌన సమయంలో దూరం, దూరంగా, ఒక్కొక్కరి మధ్య ఆరేడు అడుగుల దూరంలో కూర్చోమని సూచించారు.

ఈ రాత్రికి నేను చెప్పే దివ్య ప్రణాళిక చార్టుపై ఏకాగ్రత ఉంచండి. మనస్సులోకి మరెలాంటి ఆలోచనలను దరిరానీయకండి. ఒక భయంకర విపత్తు సమయంలో నిన్నునీవు కాపాడుకోవడానికి ఎలా ప్రయత్నిస్తావ్ ? అదేమాదిరిగా మీ మనస్సులోకి ఎలాంటి ఆలోచనలు రానీయకండి. మనస్సును పలు దిక్కులకి పరిగెత్తనీయకండి. నేను చెప్పే ఆ దివ్య ప్రణాళికను లక్ష్యంగా చేసుకోండి అని తిరిగి బాబా అన్నారు.

**మే 18న పాటించే మౌనంలో** - బాహ్య మౌనం - ఉదయం 7 గంటల నుంచి 8.30 దాకా చేపట్టమన్నారు. ఆ తర్వాత ఆంతరంగిక మౌనం- ఉదయం 8.30 నుండి 11.30 దాకా, తిరిగి సాయంత్రం 3 నుండి 6 గంటలదాకా చేపట్టమన్నారు.

ఆంతరంగిక మౌనం కష్టమైనదేనంటూ, మీరు కావాలనుకుంటే, ఎగువ మెహెరాబాద్‌లోని ఏదేని ఏకాంత ప్రదేశం ఎంపిక చేసుకుని అక్కడికి వెళ్ళండి.



ఈ అంతరంగిక మౌనం మునీశ్వరులు, యోగులు చేపట్టేలాంటి మౌనం ఏమాత్రం కాదని స్పష్టం చేశారు. ఈ మౌనం మీ కోసం కూడా కాదని గమనించాలన్నారు.

ఈ మౌనం నా కోసం, నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఒక భాగమని బాబా అన్నారు.

మౌన సమయంలో మనస్సును నేను చెప్పినట్లు మీ ఏకాగ్రతనుండి తప్పించకుండా, మీ నిత్యకాలకృత్యాలకు హాజరుకావచ్చన్నారు.

ఈ రోజున బాహ్య మౌనం పాటించేటప్పుడు ఇంతక్రితం మాదిరి ఒకొరికొకరి మధ్య దూరం పాటించవలసిన పన్లేదన్నారు.

ఐతే, ఆంతరంగిక మౌన సమయంలో మాత్రం ఈ నియమం తు.చ. తప్పక పాటించాలన్నారు.

మే 18 ఇంత సంక్లిష్టమైనది కాబట్టే, **ఈ రోజుని కర్‌బాలా the Night of slaughter గా పేర్కొన్నానని బాబా అన్నారు.**

మీరు చూస్తున్న ఈ ప్రపంచమంతా మీ మనస్సువల్లనే ఏర్పడింది. మీ మనస్సు నిరంతరం పనిచేస్తుంది కాబట్టే ఈ ప్రపంచం తన ఉనికిని ప్రదర్శిస్తోంది. ఒక్క క్షణం మీ మనస్సు ఆగితే, ఈ భౌతిక ప్రపంచపు ఉనికి కూడా ఆగిపోతుంది.

మనస్సును నియంత్రించడంలో మీరు విజయం సాధించాలి.

మే 18న మీ మనస్సుతో జరిగే భీకర పోరాటంలో ఎవరు గెలుస్తారో చూద్దాం అని బాబా అన్నారు. ఇదొక అరుదైన అవకాశం. తిరిగి మరల మరలా ఈ అవకాశం రాదని బాబా అన్నారు. ఈ పోటీకి మీరెంత సిద్ధంగా వున్నారో వేచి చూద్దాం అని బాబా చమత్కరించారు.

ఆధ్యాత్మికంగా ఈ కార్యక్రమం ఎంతో ప్రధానమైంది, విశిష్టమైందీను.

మే 18న– మీరు ఒక్కరోజు చేపట్టే ఈ మౌనం 50 సంవత్సరాలపాటు మునీశ్వర్లు, సాధువులు నియమనిష్టలతో చేపట్టే ఉపవాసం, తపస్సుతో సమానం అని బాబా అన్నారు. ఈ యగావతారుడే తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేలా మిమ్ములను కోరుతున్నాడని మీరు గమనించాలని బాబా అన్నారు. మీరందరూ ఆధ్యాత్మికంగా ఉన్నతస్థితిని పొందడానికి అవతారుడు జరిపే సర్వోత్తమమైన కార్యక్రమం ఇదని బాబా సూచించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రేమతో చేపట్టండి.

ఓడిపోతామేమోనన్న భయం వద్దు.





మనసాక్షిగా ఈ కార్యక్రమం చేపట్టండి. ఓటమి మీ దరిరాదని బాబా భరోసా ఇచ్చారు.

**ఒక్క విషయం – ఈ పనిని నా కోసం, మీచేత, నేనే చేయిస్తున్నాను.** అందుకు పూర్తి భాధ్యత నేను తీసుకుంటాను. చివరాఖరున వచ్చే జయాపజయ ఫలితాలపై మీరే మాత్రం బాధ్యులుకారు.

మీకు మీరుగా ఈ కార్యక్రమ బాధ్యత చేపడితే, ఇది ఎంతో శ్రమతో కూడుకున్నది.

ప్రధానంగా, ఈ మౌన కార్యక్రమం బాబా పనిగా భావించండి. మీ వ్యక్తిగత ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించవద్దని బాబా తన ప్రేమికులను హెచ్చరించారు.

ఆ తర్వాత, 1943 మే 17న భగవద్వచనం -GOD SPEAKS గ్రంథంలోని– చాప్టర్ 9, 10లలో వివరించిన దివ్య ప్రణాళిక– DIVINE THEME CHART గురించి సవివరంగా బాబా తెలియజేశారు. మే 18న ప్రేమికులు చేపట్టే ఆంతరంగిక మౌనంలో ఈ DIVINE THEME CHART పైన ఏకాగ్రత చూపాలన్నారు.

ఐతే, దివ్య ప్రణాళికపైనే దృష్టి కేంద్రీకరించినా ఎన్నో ఇతర ఆలోచనలు వస్తూనేవుంటాయి.

అలాంటప్పుడు మీరేం చేయగలరు?

భయపడకండి..

అలోచనా తరంగాలు వస్తుంటే భయంతో కాకుండా, బాబా ఎడల ప్రేమతో ప్రయత్నించండి.

ఒకవేళ ఇలాంటి అన్య ఆలోచనలతో మరింతగా సతమతమవుతుంటే– ఈ అంతరంగిక మౌనంలో ఓడిపోయామని నిరాశ వద్దు.

నేను ముందుగానే చెప్పాను...

మీ మనస్సును ఎలాంటి ఆలోచనలు లేకుండా కనీసం 12 సెకండ్లు కూడా స్తంభింపలేరు.

ఆ విషయం నాకు తెలుసు.

కాబట్టి, ఏకాగ్రతతో దివ్య ప్రణాళికపై దృష్టి సారించి ఆంతరంగిక మౌనం ప్రారంభించండి. మీరు ఏ మేరకు విజయం సాధించారన్నది నాకు వదిలిపెట్టండని బాబా తన ప్రేమికులకు హితవు చెప్పారు.

రాబోయే జూలై 10న మౌన దినం కనుక బాబా ప్రేమికులందరూ, బాబా సూచించిన విధంగా – బాహ్య మౌనం.. అలాగే, ఆంతరంగిక మౌనం పాటించి అవతారుని విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనసారా కోరుకుంటున్నాను. మౌనదినపు శుభాకాంక్షలతో.........**మీ.. కేశవరావ్**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

**వే**దాంతులకి సహితం వో పట్టాన అంతుచిక్కని పారమార్థిక రహస్యాలని పిల్లలకి బాబా వారు చెప్తున్నారు. బాబావారి ఆంతర్యం మండలివారికి అర్థం కాలేదు. ఐతే వాళ్ళ ధర్మ సందేహాన్ని బాబావారే నవంబరు 26వ తేదీ సాయంత్రం తీర్చారు.

బాల్యంలో మనస్సుకి హత్తుకొన్న అంశాలు జీవితాంతం గుర్తుంటాయి. చెరగని ముద్రవేస్తాయి వాళ్ళ మనస్సుపై ఇందువల్ల జ్ఞానమార్గంపై ఆసక్తిని కల్గించాలంటే, బాల్యం తగిన సమయమని బాబావారు చెప్పారు. పిల్లలకి భగవంతుని మహిమని కథలు కథలుగా చెప్పాలి. పరమాత్మ దివ్య స్వరూపాన్ని కళ్ళకు కట్టేలా వర్ణించాలి. ఆ పరమశివుని సాన్నిధ్యంలో లభించే పరమానందంగురించి చెప్పాలి. ఆ బ్రహ్మానందంలో దొరికే దివ్యానుభూతిని పిల్లలకి అర్థమయ్యేలా వివరించాలి. ఇందువల్ల ఏమవుతుంది? దేముడు ఎంత గొప్ప దేముడు ఎలా వుంటాడో? బహుశా ఇలా వుంటాడేమో కాదు, కాదు అలా వుంటాడేమో? అన్న వూహల్లో పడతారు. కళ్ళ తెరిచినా, కళ్ళుమూసినా వాళ్ళకి భగవంతుని విశిష్టత కన్పిస్తుందని బాబా చెప్పారు.

పిల్లల్లో దైవభక్తి మితిమీరితే గాభరాపడకూడదన్నారు. భక్తి పారవశ్యంతో పిల్లలు పిచ్చి వాళ్ళలా గెంతులు వేస్తున్నా కలవరపడవద్దన్నారు. పిల్లల్లో పరమాత్మపట్ల ఆసక్తిని పెంచాలితప్ప తగ్గించకూడదని స్పష్టం చేశారు. ఇలా చేయకురా, అలా చేయకురా అంటూ ఆంక్షలు పెట్టవద్దని హెచ్చరించారు. దైవచింతన పిల్లల నరనరాల్లో జీర్ణించుకోవాలి. ఇందుకోసం శతధా ప్రయత్నించమన్నారు. మెహెరాబాద్‌లో తాము స్కూలు నెలకొల్పిన కారణాన్ని మరోసారి గుర్తుచేశారు. పిల్లలకి మామూలు చదువులు చెప్పించటం కంటే, దైవోన్మత్తత నేర్పటానికీ స్కూలు పెట్టామన్నారు. తమకు దైవోన్మత్తులు అంటేనే ఇష్టమన్నారు.

బాబావారి శిక్షణలో పిల్లలు అందరూ ధృవుడిగానో, ప్రహ్లాదుడిగానో మారవచ్చని మండలివారు అనుకొన్నారు. మీ వూహ సరైనది కాదని బాబా స్పష్టం చేసారు.

కొంతమంది పెరిగిపెద్దాయక భక్తి మర్గంలో పడతారు. మిగిలినవాళ్ళకి ఆ దృష్టి.





ఇంకొన్ని జన్మలు ఎత్తాక లభిస్తుంది.. ఐతే వాళ్ళు ఎన్నో జన్మలు ఎత్తాల్సిరాకపోవచ్చు. ఇక్కడ శిక్షణ వృధాపోదు. అందరూ కొంచెం ముందూ వెనుకగా లబ్దిపొందుతారు. వీళు ళ్ళ పొందుతున్న దైవానుభూతులు, భగవత్ సాక్షాత్కారం పొందాలన్న తపన, భక్తిమార్గంలో ముందుకు కదలాలని, పరమాత్మ చెంతకి చేరాలన్న దీక్ష, ఆసక్తి ఏవీ వృథాపోవు. వ్యర్థంకావు. వీటిఫలితం ఎప్పటికైనా లభిస్తుంది. ఇవన్నీ బ్యాంకు బ్యాలెన్సు వంటివి. బ్యాంకిలో డబ్బు ఎందుకు దాచుకొంటాము? అక్కరకు వస్తుందనేకదా? అలానే ఆ ఆధ్యాత్మిక బ్యాంక్ బాలెన్సుకూడా అంతే? పారమార్థిక మార్గంలో పోతున్నప్పుడు అక్కరకువస్తుంది అని బాబా మండలివారికి వివరించారు.

సంసార బాధ్యతలు నెరవేర్చాక భక్తి, ముక్తిమార్గంలో తరించాలని చాలామంది అనుకొంటారు. ఇది సబబు కాదని బాబావారు తమదైనశైలిలో చెప్పారు. పెద్ద వాళ్ళకి ఆధ్యాత్మిక విషయాలు వింటున్నంత సేపూ బాగుంటుంది. పరబ్రహ్మ పరమాత్మ దివ్య స్వరూపాన్ని నేను వర్ణించి చెప్తుంటే, ఆ బ్రహ్మానందపు దివ్యానుభూతిని నేను వివరిస్తుంటే, చెవులు రిక్కించి వింటారు. మనస్సు ఆనందంతో గెంతులు వేస్తుంది. సృష్టిరహస్యాలని తెలుసుకోవాలన్న కోరిక వురకలు పరుగులు తీస్తుంది. భగవదన్వేషణకు వెంటనే పూనుకోవాలనుకొంటారు. ఈ ఉత్సాహం ఎంతో సేపు ఉండదు. చిటికలో ఫలితాలు రమ్మంటేరావుకదా! అందుకనే క్షణాల్లో చల్లబడిపోతాడు మనిషి అని బాబావారు పేర్కొన్నారు.

పరబ్రహ్మ పరమాత్మ దిశగానడుస్తుంటే, ఎన్నో అనుభూతులు కలుగుతాయి. కొత్త కొత్త అనుభవాలు ఎదురవుతాయి. వాటిని చూసి చలించకూడదు. నీరుకారకూడదు. పట్టు విడవకుండా ముందుకుసాగాలి. గమ్యం చేరేవరకూ మనస్సు దిటవు గా వుండాలి అని బాబా హితవు చెప్పారు.

భగవదన్వేషణ మార్గంలో సాధకుడికి ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయని కూడా బాబా హెచ్చరించారు. ఆ అడ్డంకులు ఎలా వుంటాయోకూడా చెప్పారు.

భగవదన్వేషణ మార్గంలో సాధకుడికి అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. అసాధారణ అనుభవాలు కలుగుతాయి. వీటివల్ల దేవదేవుని చెంతకి చేరాలన్న తపన పెరుగుతుంది. ఐతే ఈ దృశ్యాలు, ఈ అనుభవాల వల్ల వో ఇబ్బందివుంది, ఇది సాధకుని ముందుకు పోనీవు. పెద్ద అడ్డంకిగా మారతాయి. నిస్త్రాణగావున్న వ్యక్తికి ఏమిస్తాము? స్ట్రాంగు టీ త్రాగమంటాము. టీ త్రాగగానే ఎక్కడలేని వుషారు పుట్టుకువస్తుంది. మరి టీ త్రాగటంవల్ల ఆరోగ్యం మెరుగవుతుందా? ఆరోగ్యం మెరుగుకాదుకదా , అసలు ఏమాటకి ఆమాటే చెప్పాలి. కృత్రిమంగా ఉత్సాహం, శక్తి పుట్టించే ఏ వస్తువూ మంచివికావు ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. అందువల్ల సాధకుడు ఏంచేయాలి? మహిమలవెనుక పడకూడదు. వాటికోసం వెంపర్లాడకూడదు. సాధకుడి మార్గంలో ఎన్నో శక్తులు మహిమలు వుంటాయి ఐనా సరే పట్టించుకోకూడదు అని బాబావారు హెచ్చరించారు. జీవితగమ్యాన్ని సాధకుడు మరిచి పోకుడదన్నారు. "భగవత్ సాక్షాత్కారమే జీవితలక్ష్యం. ఈ లక్ష్య సాధన కోసం తపించాలి. శ్రమించాలి, అని పేర్కొన్నారు.

పెద్దవాళ్ళలో భగవత్ చింతన గురించి ప్రస్తావిస్తూ బాబావారు వొకమాట చెప్పారు.

భగవంతుని దర్శించాలన్న తపన కలగటమే గొప్ప వరం. ఈ తపన శారీరకంగా కలిగినా, మానసికంగా పుట్టినా, వొక్షణంసేపే కదిలినా అంతంతమాత్రంగా వున్నా సరే "ఆ! ఇంతేనా"?అనుకోకుడదు. ఇదొక అమూల్యమైనవరంగా భరించాలి, అని బాబా వివరించారు.

సంస్కారాలగురించి కూడా బాబా ఆవేళ నవంబరు 26వ తేదీ సాయంత్రం ప్రస్తావించారు. మామూల సంస్కారాల గురించి కూడా బాబా వారు ఆవేళ నవంబరు 26వ తేదీ సాయంత్రం ప్రస్తావిచారు. మామూలు సంస్కారాలకీ ఆధ్యాత్మిక సంస్కారాలకీ తేడావుంది. మంచి, చెడు సంస్కారాలు ఖర్చు అయిపోతాయి. కానీ ఆధ్యాత్మిక సంస్కారాలు ఖర్చుకావు సరికదా వెంటవస్తాయి. అందువల్ల వీటి సంఖ్య పెరుగుతుంది. తగ్గదు ఎప్పటికీ. కాబట్టి, భగవంతుని దర్శించాలన్న తపన ఎంతసేపు వున్న దన్నది ముఖ్యం కాదు. ఆ తపన కలగటమే వొక అదృష్టమని గుర్తించాలి. ఇందుకోసం సాధకులు ప్రయత్నించారు. ఇంకోమాట ఇటువంటి ప్రేరణలవల్ల వయస్సు పైబడిన వారికి కూడా లాభం వుంటుంది. భగవంతుని దర్శించి తరించాలన్న తపన క్షణకాలం వున్నా అది యాదృచ్ఛికంగా కల్గినా తరించాలన్న వారు లాభపడతారు. అందరూకాదు కానీ కొంతమంది అయినా తప్పకుండా. ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్ళగలుగుతారు. భగవంతుని దర్శించాలునన్న తపన, ఆకాంక్ష, ఇందుకోసం పడే అంతర్మధనం ఇవన్నీ సాధకుడ్ని తరుచు ఒక్కో మెట్టుపైకి తీసుకువెడతాయి అందుకనే క్షణంసేపే ఆ తపన వున్నా ఆనందించాలి.





నవంబరు 27వ తేదీ ఉదయాన్నే బాబా పింపలగాం చెరువు చూడటానికి వెళ్ళారు. బాబాకి ఈచెరువు కొత్తకాదు. ఇంతకుముందు కూడా రెండు మూడుసార్లు అక్కడికి వెళ్ళారు. బహుశా అక్కడి వాతావరణం నచ్చిందనుకుంటూ మధ్యాహ్నం వరకూ అక్కడే వున్నారు. మెహెరాబాద్‌కి తిరిగివస్తూ, బాబా, మండలివారు నగర్‌లో కాసేపు ఆగారు. సాదే కుటుంబం వుంటున్న అక్బర్ ప్రెస్ భవనంకి వెళ్ళారు. అక్కడ కూర్చొన్నప్పుడు, బాబా వో మాట అన్నారు. అమాట విన్న మండలి వారు, సాధే కుటుంబం హతాశు లయ్యారు. ఇంతకీబాబా ఏమన్నారు? ఈవేళ్టి తేదీని, గుర్తుంచుకోండి. ఈ దినం నా మరణ దినం అన్నారు. ఈ మాటలు ఎందుకు అన్నారో, ఈ ఉవాచ ఆంతర్యం ఏమిటో ఎవరికీ అంతుచిక్కలేదు. బాబావారు విడమరచి చెప్పలేదు.

బాబాకి కవితలు అంటే ఎంతో ఇష్టమని పాఠకులకి తెలుసుకదా. హాఫీజు ఆయన అభిమాన కవి. రూమి వంటి ఇతర కవులు అంటే బాబాకి ఇష్టం లేదని కాదు.

ఆవేళ అంటే 27వ తేదీన కవిత్వం గురించి బాబా ప్రస్తావించారు. పద్యాలు వ్రాద్దామని హాఫీజు వ్రాయలేదు. అలవోకగా కవితలు చెప్పేవాడు. బుద్ధి పుడితే రాగయుక్తంగా కవితలని వినిపించేవాడు. షామ్స్- ఇ- తబ్రిజ్ అన్న కవితామాలికని హాఫీజు రాసేడనుకొంటున్నారేమో. హాఫీజు రాయలేదు ఆపుస్తకాన్ని. హాఫీజు కవితలని పుస్తకరూపంలో తెచ్చిన ఘనత జలాలుద్దీన్ రుమీది.

ప్రకృతి అందచందాలు హాఫీజు కవితల్లో దర్శనమిస్తాయి. సృష్టిరహస్యాలు దొరుకుతాయి. పరమాత్మ సన్నిధికి వెళ్ళే మార్గం, ఆదారిలో కనిపించే భూమికలు, సృష్టరహస్యాలను హాఫీజు వర్ణించాడు. హాఫీజులాగ తుకారాం, కబీరు, రూమీ, సద్గురువులు తమదైన శైలిలో భగవత్ ప్రేమామృతాన్ని పంచారు. భక్తిమార్గాన్ని బోధించారు. కానీ, కవితాశైలిలో, పదాల కూర్పులో, వీరెరూ హాఫీజ్ సాటి కారన్నారు బాబా.

మర్నాడు, నవంబరు 28వ తేదీ ఉదయం పదిన్నరకి బాబా పిల్లలకి వో హితవాక్యం చెప్పారు. భగవన్మార్గంలో వీళ్ళని నెమ్మదినెమ్మదిగా నడిపించాలనుకొన్నారుట. కానీ మనస్సుమార్చుకొన్నారుట. అలా ఎందుకు చేసేరంటే, దానికి కారణం లేకపోలేదు. కొన్ని యుగాల్లో ఆధ్యాత్మిక సంచలనం అడపాదడపా జరుగుతుంది. మేఘం గర్జించినట్లు పిడుగుపడినట్లు ఆధ్యాత్మికత ఒక్కసారిగా వెల్లివిరుస్తుంది. ఆ సమయం రాబోతోంది కాబట్టి పిల్లలని దైవీమార్గంలోకి వెంటనే నెట్టాలనుకొన్నారుట బాబా. ఈ సంగతే చెప్పారువాళ్ళకి. భగవత్‌ప్రేమలో మునిగి తేలటానికి ఎవరు తయారుగా వున్నారో వాళ్ళని వెంటనే ముందుకి త్రోస్తాను అన్నారు. కాబట్టి దైవీప్రేమామృతాన్ని రుచి చూడండి. ఆ మధిర కోసం పరితపించండి. ఐతే వొక మాట. నేనేదోచెప్పానని మీరు సరే కష్ట పడదాం అనుకోకూడదు. మీ అంతట మీకే మనస్సులో పుట్టాలి ఈ కోర్కె . ***(సశేషం)***

# నీ బాధ్యతల్ని నీవు విస్మరించరాదు-బాబా

**- త్రినాథ్ రథో, విశాఖపట్నం**

యుగావతారి బాబా తన యిచ్ఛగా ఆరు సూత్రాల్లో తొలిసూత్రంగా పేర్కొన్న ప్రధానాంశము యిదే. మిగిలిన ఐదు అనుబందాలు క్రమముక్తి (బంధవిముక్తి) కి సాధనాలే. తన అనుసరులకే ఉద్దేశింపబడినదైనా యావత్మానవాళికి వర్తిస్తుంది. అవతారుని ఆగమనం ధర్మ సంరక్షార్థమే. భక్తి శ్రద్ధాసక్తులతో, బాబా జీవిత సంగ్రహాన్ని పారాయణచేస్తే కొన్ని అపూర్వమైన తీరుల్లో, ఆతని దివ్యసందేశాలు ఆయా సంఘటనల రూపేణా దర్శించవచ్చును. అదే అవతారునిలో ప్రత్యేకత. **"రామోదిగ్రహాన్ దర్మః"** అనే వాల్మీకి ఉపోద్ఘాతములో విదితమౌతుంది. ఇట్టి నిశ్చయాత్మకమైన బుద్ధి, బాబా యందేర్పడిన క్షణమందే కరుణామయుని కృప, ఆతని వైభవాన్ని చాటిచెప్పే వైనము, సాధకుని అనుభవాల రూపేణా తీర్చి దిద్దుకుంటుంది. ఆతనిసేవలో సామాన్యులుకూడా మాన్యునిగా పరివర్తన కనువైన తీరులో జీవన సరళిరూపొందుట గమనార్హము. అప్పులను ఆస్తులుగా మార్చుటే నా వ్యాపారము, నేటి మాన్యుడొకప్పుడు సామాన్యుడే అంటూ భుజంతట్టారు. నిరుత్సాహం వద్దు. ఆనందంగానుండు. అదే నీ జన్మహక్కు అంటూ ఓదార్చారు. అట్టి అర్హతకు యోగ్యతకై అనువైన, ఆచరణ మార్గాన్ని వివరించారు. అందులో బ్రహ్మసూత్రాలకే పీఠికవంటి 'ప్రభుస్తుతి' (Universal Prayer) లో సుస్పష్టం చేసారు. ఉపనిషత్తులు వేదాలకు సారంవలే అవరోధాల్ని అరికట్టుటకై 'పశ్చాత్తాప ప్రార్థన రూపేనా సమకూర్చారు. సన్నిహితులకై అదనంగా బాబాయిచ్ఛగా ఆరుసూత్రాల్నిచ్చారు. అందులో మొదటిది 'నీ బాధ్యతల్ని విస్మరించరాదంటూ హెచ్చరించారు. ఇదే వాణి సందిగ్ధ క్షణంలో అర్జునునికి గీతా చార్యులు విన్పిస్తూ కర్తవ్య పాలనకు పురికొల్పారు.

బాధ్యతలు లేని హక్కులు పేలవమే. 'నీ' అనే జీవాత్మ బాధ్యత, పరమాత్మలో ఐక్య మైతే అదే నిజమైన 'నీవు' భగవదాంశ. దేహాత్మ భ్రాంతితో నేను నాది 'అనే ఉపాది గతమైన బాధ్యతలో బంధనము తప్పదు. బంధ రాహిత్యమే ముక్తి. అంటీ అంటకుండా తామరాకుపై నీటి బొట్టు మెసులుటే. ఆదారమాదేయ బేదాల్ని గుర్తించు మెసలుటే 'న, మః' నేను కాదు (అంతా నీవే) అనే సర్వసమర్పణే. అదే "నిజమైన బాధ్యత నిర్వహణ." జీవాత్మగా (ఆత్మయే పరమాత్మగా) ఇక దేహాత్మ భ్రాంతి కేవలం ఉపాధితో సాంగత్యం False self, real self తో సంధానమొనర్చుటే 'బాధ్యతగా మెసలుట'. అంటే తన ఉనికికి కారకులైన అవ్యక్త పరమాత్మ, వ్యక్తంగా పెంచి పెద్దచేసిన కన్నతండ్రి తల్లీ జ్ఞాన బోధ చేసిన గురువు అందులకనువైన పరిసరాల్ని సమకూర్చిన సంఘము, మానవాళికి





కృతజ్ఞతాపూర్వకంగా ప్రేమిస్తూ, సేవించుటలో ఈ రెండు బాధ్యతలు సమన్వయ విధానమే బాబాయిచ్ఛలో యిమిడి యుంది. మిగిలిన ఐదు సూత్రాలు ముక్తినొసంగుటకు తొలి దానికి అనుబంధాలే. అట్టి మర్మాని అందించే కరుణామయులు బాబా-

ఇందులో రెండవది- బాధ్యతల్ని బాబా వరంగా స్వీకించుటే బాబాకు కృతజ్ఞత. మూడవది, ద్వందానుభవాలు , నీ ప్రగతికి బాటలుగా బాబా కృతమే. నాల్గవది - ఎట్టి పరిస్థితుల్లోనైనా అంతా బాబా యిచ్ఛగా భావిస్తూ, నిర్లిప్తతతో నిజాయితీతో మెలిగుటే. ఐదవది ఈశ్వరుని సర్వవ్యాపకత్వాని యదార్థ భావానుభూతితో, ప్రేమిస్తూ సేవించుటే. అరవది- ముక్తికి సోపానము. అనన్యచింతనతో సదా బాబా నామరూప వైభావాల్ని కీర్తిస్తూ, తుదిగడియలో అదే అభ్యాసమలవాటై బాబాను స్మరించుట సాధ్యమౌతుందంటూ, అందులకై మనసారా ఈ క్షణం నుండి యత్నించమనే హెచ్చరిక ప్రాధాన్యత తొలి సూత్రములో 'అంశం' బాధ్యతా నిర్వహణతో సమన్వయించారు.

లోకోభిన్నమని అన్నట్లు, ఎవరికి వారే అట్టి సత్సంప్రదాయన్ని వారి కనువైనతీరులో పాటించవచ్చనంటు, మత మౌఢ్యంతో యిదే తీరంటు ఒకదానిని యితరులపై రుద్దుట నిషేదమన్నారు బాబా. భావ ప్రధానతే పెద్దపీట వేసారు. ఆడంబరము బడాయిని నిరసించారు. సంఖ్యాబలానికంటే అందని గుణానికే విలువనిచ్చారు. భగవంతునితో మానవుని సంధానపరచే ఏ మతమైన తనకు సమ్మతమే అన్నారు. తత్వాని చాటుటలో, తంతుల్ని పెంచుట బాబా ఆమోదించలేదు. అదనంగా తంతులు తత్వాన్ని చాటుటకై అనువైన పరిసరాలు, పరిచయాలు విశ్వాసము, నమ్మకం పెంపొందించుటకై ఏర్పడే తీరు తెన్నులు విధానాన్ని బాబా తూలనాడలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే, బాబా జీవితమే చక్కని ఆధ్యాత్మిక శిక్షణకనువైన విధానాల సంపుటి. విమర్శలకు తానివ్వని 'ఆచరణీయమైన సలహాల్ని' అందించారు.

బాబా చెప్పనిదంటు ఏమిలేదు. నిండు అవగాహనతో మేల్కొల్పే విధానమే, హృదయాంతరాళంలో చోటు చేసుకునేటట్లు సోదాహరణలతో సుస్పష్టం చేశారు. ఆలోచనాపరులకు 'జ్ఞానమార్గం', కర్మలయందాసక్తికలవారికి నిష్కామ కర్మయోగం, ఋజువర్తనతో తాము తరిస్తు, తోటివారికి ఆదర్శనకునిగా నుంటు తరింపజేయుటకై 'రాజయోగము, సేవ్యసేవికా భావంతో సేవించుటపై మొగ్గుచూపేవారిని 'భక్తిమార్గము' వంటి ఆయా విధానాల్ని (యోగాల్ని భగవంతునితో కలసి ఉండుట) అందించారు. వాటిని ఎంతమేరకు స్వచ్ఛందంగా నిజాయితీతో పాటిస్తున్నామో వ్యక్తిగతంగా ఎవరికి వారే 'మనన నిధి- ధ్యాసల్తో (Self assessment ) తూచి, విలువకట్టుతే శ్రేయస్సన్నారు. ఐహికేచ్ఛలకే మొగ్గుచూపుతు, తీరిన కోర్కెలే తీరని కొర్కెలకు ఆజ్యంపోస్తునట్లు, అట్టి కోర్కె

అన్నది 'కోరకుండా' ఉండే కోర్కెనే కోరుకోమన్నారు. Desire desirelessness ఇది అసాధ్యమేనైనా మనోవాఖ్కాయకర్మలతో చిత్తుశుద్ధితో, ఈశ్వరానుగ్రహమునకంకితమౌతు, తన (బాబా) యిచ్చును పాటించేవారు, ఎట్టి స్థితిలోనున్న ధన్యులే. తిరగలిలో నలిగిపోయే గింజలు, యిరుసుకు చుట్టున్న గాడిలో చేరితే భద్రతే. ముప్పులేదు. అదే బాబా రక్షణ.

ఈ పై అంశాల్ని నెలనెలా ఒక ఆదివారం, రోజంతా విశాఖపట్నం బాబా కేంద్రంలో 'గోష్ఠి' రూపేణా జరుగుతుంది. మే నెల గోష్ఠికి అంశం 'బాబాయిచ్చ' ను చర్చించిన సందర్భంలో తొలిపలుకు మలిపలుకు సమన్వయం చేస్తూ క్లుప్తంగా మీకు సమర్పిస్తున్నాను. ఇదొక మినీ సహవాసమే. సదవగాహన, ఇది అవతారయుగం. ఇప్పటికే దురదృష్టంగా కొన్ని అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. వాటిని వివరించలేదు. కొందరికైనా అవి విదితమే. వాటిని 'అరికట్టే' బాధ్యత కూడా బాబాయిచ్చులో ఒక ప్రధానాంశంగా, బాబాకే అంకితమయ్యేవారు పాటించుట విధి కదా! ఆలోచించండి. అనేదే మా విజ్ఞప్తి యిందుమూలంగా అందరికి.

# ఖమ్మం

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటర్ 46వ వార్షికోత్సవము మరియు ప్రేమిక సహవాస్ 26.04.2009న జరిగినది, కార్యక్రమము ఉదయము 7 గంటలకు ప్రార్థనలు, హారతితో ప్రారంభించబడినవి. 7.15 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ శ్రీ బి.రామక్రిష్ణయ్య గారిచే చేయబడినది. 8.15కు శ్రీ ఆర్.రామ చంద్రయ్య ఛైర్మన్ అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటరు ఛారిటబుల్ ట్రస్టుగారు ఆహ్వాన సందేశమునిచ్చిరి. తదుపరి భజనకార్యక్రమము మరియు శ్రీ బి.రామక్రిష్ణయ్య, హైదరాబాద్, శ్రీమతి కె.వేణు కుమారి, శ్రీ కె. కనకయ్య, గుంటూరు బాబా ప్రేమసందేశములపై ఉపన్యసించిరి. 11.30 గంటలకు ఖమ్మం సెంటర్ ట్రస్ట్ సెక్రటరీ రిపోర్టు చదివి ట్రస్టు కార్యవర్గసభ్యులను పరిచయముచేసిరి. 11.40 లకు ఖమ్మం సెంటరు తరఫున శ్రీ బి.విజయకుమార్ మరియు శ్రీమతి ప్రసన్న లక్ష్మి గారలచే గానంచేసిన "మెహెరామృతము" పాటల సి.డి.ని ఆంధ్ర సెంటరు అధ్యక్షులైన శ్రీ బి.రామక్రిష్టయ్య గారిచే ఆవిష్కరించబడినది. ఇట్టి సి.డి. కార్యక్రమమునకు హాజరైన బాబ ప్రేమికులందరికి ఉచితముగా ఇవ్వబడినది. మధ్యాహ్నము 12 గంటలకు కుమారి ఎమ్. మెహెర్‌స్ఫూర్తి నాట్యప్రదర్శన జరిగినది. మున్సిపల్ కమీషనరు శ్రీ సత్యనారాయణగారిచే స్ఫూర్తికి మొమెంటో ఇవ్వబడినది. శ్రీ టి.కె.రామానుజం మెహెరాబాదు బాబా సందేశములని వినిపించిరి. ఈ కార్యక్రమమును శ్రీ సీతారామస్వామి, హైదరాబాద్ నిర్వహించిరి.





# స్వార్థం

## (మెహెర్‌బాబా డిస్‌కోర్సెస్ ఆధారంగా)

**– శ్రీమతి దుర్గా కుమారి**

ప్రప్రథమంగా బాబా సూక్తులలో నొకదానిని జ్ఞప్తికి తెచ్చుకుందాం.

" అందరి హృదయాలలో నివసించే పురాణ పురుషుడను నేనే. అందుచేత ఇతరులను ప్రేమించండి, వారిని సంతోషపరచండి. మీకు కష్టము కల్గినాసరే– ఇతరులకు సేవచేయండి. నన్ను ప్రేమించడం అంటే ఇదే" అన్నారు మెహెర్‌బాబా.

దీనిని బాబా అక్షరాలా ఆచరించి చూపారు. మండలి సభ్యులచేత ఆచరింపజేసారు. తన ప్రేమికుల్ని కూడ తమజీవితాల్ని ఇలాగడపాలని నిర్దేశించారు. నిజమైన సంతోషాన్ని పొందటం అంటే ఇదేనన్నారు.

మెహెర్‌బాబా **"స్వార్థము"** అనే శీర్షిక క్రింద కొన్ని ముఖ్య సందేశాలను, సూచనలను ఇచ్చారు. వానిని పరిశీలిద్దాం.

### 1. కోరికలు– స్వార్థము– వానిపుట్టుక గురించిన విశ్లేషణ

ప్రస్తుతము మనము పొందిన మానవరూపము, స్థితిగతులు అన్నియును గతజన్మల సంస్కార ఫలితమే. ఈ సంస్కారములు కోరికల రూపములో వివిధములైన అనుభవములద్వారా సఫలము చేసికోవాలని ప్రయత్నం చేస్తాయి. ఈ ప్రయత్నంలో మనిషిలో "స్వార్థం" అనేది పుడుతుంది. కోరికల ఆవరణాన్ని బట్టి మనిషిలో 'స్వార్థం' ఆవరణకూడా పెరుగుతుంది. తద్వారా మనిషిలోని పరమాత్మకు చెందిన ఆత్మచైతన్యము– వ్యక్తిగత చైతన్యమువైపుకు కేంద్రీకృతమయి దాని 'విస్తృతి' తగ్గిపోతుంది. చాలా పరిమితమవుతుంది. ఈ ఆత్మకు దాని నిజస్థితిని (సచ్చిదానందస్థితిని) వ్యక్తము చేసికొనుటకు అనేక అడ్డంకులు ఏర్పడతాయి. ఆత్మచైతన్యము ఆశలఉచ్చులో బందీకృతమవుతుంది పరిమిత అహంకార రూపంలో వ్యవహరిస్తుంది.

### 2. కోర్కెల ఫలితం– నిరాశ, నిస్పృహ, అసంతృప్తి

పుట్టిన ప్రతివస్తువు నశిస్తుంది. నశించనిది పరమాత్మ ఒక్కటే. ఇది చావు పుట్టుకలు లేనిది. మనమందరము మనకోర్కెలను నశించే వస్తువులద్వారా (దృశ్య ప్రపంచమందలి వస్తువుల ద్వారా) నెరవేర్చుకోవాలని తాపత్రయపడతాము. కాని అలా లభించే ఆనందము

మనకు శాశ్వతముగా నిలువదు. అట్టి సంతృప్తి కొంతకాలమే నిలుస్తుంది. తరువాత ఆ మనిషిని ఇంకా ఎక్కువ ఆశలకు, కోరికలకు గురిచేసి వానిని అంతులేని నిరాశ, నిస్పృహలకు గురిచేసి, చివరకు ఆశల విషవలయంలోనికి లేదా ఆశల సుడిగుండంలోనికి నెట్టి వేస్తుంది.

### 3. కామం- అత్యాశ- క్రోధము

కామం- ఇది స్థూలప్రపంచానికి సంబందించిన కోరికల రూపము. తన స్థూల శరీరము ద్వారా, రక్తమాంసాలతో సంబంధమున్న కోర్కెలను తీర్చుకోవాలని ప్రయత్నిస్తుంది. ఈ కోర్కెలు కొంచెము సంతృప్తిని కల్గించినట్లు పైకి అనిపించినప్పటికి, 'అగ్నికి ఆజ్యంపోసినట్లు' ఆ మనిషిని మరింత తీవ్రమైన అసంతృప్తికి, ఆందోళనకు గురిచేస్తాయి.

అత్యాశ- ఇది హృదయానికి సంబందించినది. సూక్ష్మ ప్రపంచములో ముడిపడి ఉంటుంది. అధికారం, ఆస్తుల కోసం పరితపించి ఆ ప్రయత్నంలో కోరికలు నెరవేరనిచో – తీవ్రమైన అసంతృప్తికి నెరవేరినచో- మరింత సంపాదించాలనే ఆందోళనకు మనిషిని గురిచేస్తుంది.

మనిషిలోని అత్యాశ చాలా శక్తివంతమైనది. అతనిని తేలికగా బలహీనపరస్తుంది. క్రోధము- ఇది మానసిక ప్రపంచానికి సంబందించిన కోరిక. కోరికలు ఫలించనపుడు మనసులో కలిగే ఆవేశమును క్రోధము అంటారు. బాబా దీనిని అగ్నితో పోల్చారు. ఇది పరిమిత అహంకారాన్ని విస్తృతంగా పెంచి, పోషిస్తుంది. తీవ్రమైన అసంతృప్తికి గురిచేస్తుంది.

### 4. కోరికలు నివారించుకోవాలంటే సూచనలు

కోర్కెలు- వాని పుట్టుక- పర్యవసానము ఇవి అన్నియును విశ్లేషించిన తరువాత, బాబా వానిని నివారించుకునే ప్రయత్నాలు ఎలా చేయాలో మనకు సూచించారు.

మానవ మేధ చాలా గొప్పది. దానిని ఉపయోగించి, ప్రతివారు, తరచు గతమును గూర్చి ప్రశాంతముగా మననము చేసికోవాలి. అలాచేస్తే ప్రతివారు, తప్పనిసరిగా, ఏదో ఒకరోజు ఈ క్రింది విధముగా గ్రహిస్తారు.

"ఇప్పటి వరకు మనము అనుభవించిన సంతోషమంతా ప్రస్తుతము శూన్యమే. ఇప్పటివరకు మనము అనుభవించిన దుఃఖమంతా కూడా ప్రస్తుతము శూన్యమే"

అంతా భ్రాంతియే తప్ప, ప్రస్తుతము ఆ సుఖములేదు, దుఃఖమూ లేదు.

రెండునూ అశాశ్వతములే అని తన జ్ఞానముచేత తెలిసికొంటారు.

కోరికలను - వాని ఫలితాలను బాబాకు వదలివేసి. తమ విద్యుక్త ధర్మములను- బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే ప్రయత్నాలతో, ఆ విషయవలయంలోనుండి బయటకు వచ్చే శక్తిని పొందగలడు.





కోరికలను నిర్బంధముచేత అరికట్టుట అసాధ్యమన్నారు బాబా.

### 5. ప్రేమ-సేవ

అందరిలోనున్న బాబాను చూడగలగాలి. మనకు కష్టమైనా సరే- ఇతరులను ప్రేమించి, సేవచేయడం అలవరుచుకోవాలి.

ఇలాంటి భావనలను మన హృదయాలలో పెంపొందించుకుంటే "సూర్యోదయమయినంతే చీకటి మటుమాయమైనట్లు మనలోని స్వార్థచింతన, పరిమిత అహంకారము వాటంతట అవే బలహీనములై, క్రమ క్రమముగా సమసిపోతాయి.

స్వార్థపూరితమానవుడు- స్వార్థరహితునిగా మారగలడు. ఆ తరువాత ఉత్తమ మానవునిగా తరువాత దైవముగా మారగలడు . బాబా మనకు ప్రసాదించిన ఈ అమూల్య రత్నములను (ప్రేమ, సేవ) హృదయపూర్వకముగా, స్వార్థాన్ని తొలగించుకునే పద్దతిలో ఆచరిస్తే, మానవుడు- దైవముగా మారే శక్తిని పొందుతాము. ఇది సూసాధ్యము అన్నారు బాబా .

### 6. ఆధ్యాత్మికత

మనిషి ఆధ్యాత్మికంగా జీవించడం అంటే మనమంతా రోజూ పురాణ గ్రంధాలను పఠించడమో- పూజా పునస్కారాలు చేయడమో, తీర్థయాత్రలు చేయడయో అనుకుంటే చాలదు. ఇంకా చాలా చేయగల్గాలి. నిజంగా ఆధ్యాత్మికంగా జీవించేవారు, బాబా వివరణ ప్రకారం ఈ క్రింది విధంగా జీవితం గడుపుతారు.

1. ప్రతివారు తమలో దాగిఉన్న ఉన్నతమైన, ఉదాత్తమైన అభ్యుదయ భావాన్ని వెలికితీస్తారు. వాటిని తమ అభ్యుదయానికి ఇతరుల అభ్యుదయానికి వినియోగిస్తారు.

2. వారికి జీవితంపట్ల నిర్మాణాత్మక కృషి వారి విధులను బాధ్యతలను నిర్వర్తించే నైపుణ్యము పెరుగుతుంది.

3. వారికి జీవితం అంటే వ్యతిరేక భావాలు ఉండవు. కోరికలు త్యజించడం అంటే నిరాశను పెంపొందించుకోరు. విరాగిగా జీవితం గడపరు. "అవసరాలను" తీర్చుకోనే ప్రయత్నాలు చేస్తూ, కోర్కెలు వాని వలయంలో నుండి బయట పడగలరు. అత్యంత ఉత్సాహంతో ప్రాపంచిక విధులు నిర్వర్తించగల్గుతారు.

5. జీవితంలో సంపూర్ణమైన స్వేచ్ఛతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే స్థైర్యం లభిస్తుంది.

బాబా డిస్‌కోర్సెస్ గ్రంథంలో, 'స్వార్థం' అనే శీర్షిక క్రింద ఇచ్చిన సూచనలను తరుచుగా మననం చేసికుంటూ- జీవితాన్ని సుఖసంతోషాలతో తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేద్దాం.

# బాటసారులు

ఇది ఏప్రిల్ మాసం మధ్యలో సూర్యుడు తన సనాతన సాంప్రదాయాన్ననుసరించి ఉదయం లగాయతు అస్తమయం వరకు నీలాకాశంలో ప్రకాశించేకాలమది. కాని ఏ దేవతల తిక్కకోరికవల్లనో అరేబియన్ సముద్రమునుండి ఒక భయంకరమైన తుఫాను చెలరేగి భారతదేశపు పశ్చిమతీరముమీదికి ఉద్ధృతంగా వచ్చిపడింది. పురంధర్ కోట ఈ తుపానులో చిక్కుకున్నది. కోట శిఖరాలు మంచులో కప్పబడిబోయినవి. కోటలోని జలదారులన్నీ బురదనీటితో నిండిపోయి ప్రవహించుచున్నవి.

తుఫాను దెబ్బతిన్న ఈ పురంధర్ గిరినుండి ఎనిమిదిరోజుల యనంతరము ఆలీషా దక్షిణ దిశనున్న సతారాకి వెళ్ళి అక్కడ అయిదురోజులుండిరి. ఊరివెనుక ఎత్తుగా లేచిన శిథిలమైన అజింక్యతారా కోటగోడల లోపల ఒకరోజున చాలా గంటల సేపు బాబా ఒక్కరూ కూర్చొనిరి. పురంధర్ వలెనే సతారా కూడా శివాజీ యొక్క జీవితముతో ఎక్కువ సంబంధము కలిగియుండినది. అక్కడ నుండి ఎనిమిదమైళ్ళ దూరమున నున్న సజన్ ఘడ్ గిరిదుర్గమునందే శివాజీకి ఆధ్యాత్మికోపదేశికుడయిన సద్గురు శ్రీ రామదాసస్వామి సమాధి అయినారు.

ఆలీషాకు బాబాకు కలిగిన యిరవై సాంగత్యములోనూ ఈ రెండు సందర్భములుకాక ఇంకా ఇతర సమయముల గురించి తెలుసుకొనవలెనన్నచో అహ్మద్‌నగర్ పేరు క్రింద నమోదుచేసిన పట్టికను అనుబంధమునందు చూడవచ్చును.

ఈ గ్రంథరచన కాలమునందు (సెప్టెంబరు 1947) బాబా చెప్పిన ప్రకారము ఆలీషాకు మెహెరాబాద్‌లో నివాసం ఏర్పరిచిరి. ఇటీవల ఆలీషా రానురాను మామూలు మనిషిగానే నడుచుకొంటూవచ్చెను. అతను ఇప్పటికీ బోల్నా అనే క్రియకు వివిధరూపములు వింతవింతగా పలుకుచునే ఉండును. ఇప్పుడు మంచి మతితో స్పష్టంగా మాటలాడుట చక్కగా సందర్భశుద్ధిగా ప్రశ్నించుట, ఇతరులు చెప్పిన మాటలమీద ఉచితముగా వ్యాఖ్యానించుట ఇవన్నీ ఆలీషాలో మంచి మార్పు వచ్చినట్లు తెలుపుచున్నవి. అయినా అతని ప్రత్యేకపు గదిలో కూర్చుంటే మనిషి ఉన్నట్లే తెలియనంత నెమ్మదిగా ఉండును. ఈ విషయంలో మహమ్మదు మస్తుకి ఇతనికి ఎక్కడా పోలికలేదు. మహమ్మద్ తెల్లవారి లేచినది లగాయతు చీకటిపడేవరకు- అర్థయుక్తముగా





అయినప్పటికి, ఏదో వడవడ వాగుచుండును. అదుగో మహమ్మదు ఏదో అంటున్నాడని అందరకూ అతని ఉనికి చెప్పకుండానే తెలియుచుండును.

ఏ యిద్దరు గొప్ప మస్తులతో బాబా తన కార్యక్రమమును సాగించినారో, ఏ యిద్దరు బాబా యొక్క అనేక విధములయిన భారములను పంచుకొనినారో. ఆ యిద్దరు మస్తులు **(మహమ్మదు, ఆలీషా)** ఇప్పుడు మెహెరాబాద్‌లో కలిసి అక్కడి దైనందిన జీవితమునందు ఎక్కువగా పాల్గొనుచూ బాబాయొక్క సహాయముతోను ప్రేమతోనూ ఉత్తేజితులగుచూ ఉన్నారు.

## చాచా (నూర్ ఆలీషా పఠాన్)

**"నీ బాహ్య స్వరూపము నీ ఆత్మ అపారత్వమును అసత్యపరచుచున్నది"**

డబ్ల్యూ. వర్డ్స్ వర్త్ (1770-1880)

భారత దేశం మొత్తానికి ఏడవ భూమికలోనున్నవారు, కుతుబ్‌లుకాక ముగ్గురున్నారని, ఇద్దరు మజ్జుబ్‌లు, ఒక జీవన్ముక్తుడు- చాచా ఈ గొప్ప మజ్జుబ్‌లలో ఒకరని బాబా చెప్పిరి. భగవంతునిలో నిమగ్నుడైనవాడు మనకు ఒక సమస్యవలె ఎదుట పరిహాసంగానే కనుపించును. కాని ఈ వృద్ధపఠానుని అర్థం చేసికొనుటకు ప్రయత్నం చేస్తే, మాసిపోయి నలిగివున్న ఆయన శరీరమునంధు మరుగుపడియున్న అనంతమైన ఆ ఆనందమును వశపరచుకొనుటకు తదన్వేషణకై బయల్వెడలు దృశ్యము కన్నులకు పొడగట్టి, ఆ యాలోచనలతో మనసు సంభ్రమించును. మన సామాన్యబుద్ధి అంగీకరింపకపోయినను చాచా నిజముగా దివ్యమైన మహోన్నత శిఖరముల నధిగమించుచున్నాడని, మనముమాత్రము హిమావృతమైన క్రిందిలోయలలోనే మనభావముల కలవడిన అంధకారవబంధురమగు పాతదారులవెంబడే మనసును పరిభ్రమింపడేయుచున్నామని మన అంతర్వాణియొక్క రహస్యమైన పలుకులు మన వీనులలో మారు మ్రోగుచుండును. సూఫీ సిద్ధాంతముల నెరింగినవారికి, వేదాంత శాస్త్రపరిచయమున్నవారికి, కొద్దిమంది క్రిస్టియన్ యోగులకు అటువంటి ఉత్తీర్ణులయిన జీవాత్మలందురని విదితమే. కాని ఇవేమీ తెలియనివారికి మాత్రము ఈ సమస్య క్లిష్టముగా కనుపించును. అటువంటివారికి బాబా రచించిన మొదటి అధ్యాయము మరల చదవమని నా మనవి. అందులో బాబావంటివాడు భగవంతునియందు లీనమైయున్ననూ, ప్రపంచ పరిసరములకు అత్యంత ఉదాసీనుడై యుండుటకు కారణము విశదముగా చెప్పబడినది.

*(సశేషం)*

**మామాటలు**

## ఎవరీ హైదరాబాదీ -

## మెహెర్‌బాబా బహుమతి

**ఎవరీ హైదరాబాదీ–** శీర్షికతో మే 2009 ప్రచురించగా ఆ ప్రేమికుడెవరో – ఆచూకీ ఎవరూ తెలపలేదు.

ఐతే, శ్రీ బండవరం రంగనాథస్వామి– మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా మాత్రం ఆ ప్రేమికుడు బాబాని దర్శించుకున్నది 1969 మే నెలగా ప్రచురితమైందని పేర్కొన్నారు.

ఐతే, అది పొరపాటున 1960వ దశకంలో అనడానికి బదులుగా 1969 వ సంవత్సరంగా ముద్రితమై తప్పుదొర్లిందని భావించగలరు.

బండవరంగారికి, ఆయన మిత్ర బృందానికి ధన్యవాదాలు. జైబాబా.

ఇటువంటి అర్థవంతమైన తప్పొప్పులు సవరణకు అవకాశం కల్పించిన వారికి వారుకోరిన వ్యక్తులు/సంస్థలకు **మెహెర్‌బాబా సంచికను** ఒక ఏడాది ఉచితంగా – చిన్న బహుమతిగా పంపవలెనని నిర్ణయించడమైంది.

తొలుతగా శ్రీ బండవరం స్వామిగారికి వారు కోరిన వ్యక్తులు / సంస్థలకు మెహెర్‌బాబా మాసపత్రికను ఒక సంవత్సరకాలం ఉచితంగా పంపగలమని తెలియజేస్తున్నాము.

**– ఎడిటర్**

## విజయనగరం కేంద్రం

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం కేంద్రం 2009–2010 వార్షిక ఎన్నికలు 05.05.2009న శ్రీ చాగంటి అఘోరపతిగారి ఆధ్వర్యములో జరిగినాయి. . నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

## నూతన కార్యవర్గం

**గౌరవాధ్యక్షులు** : శ్రీ చాగంటి అఘోరపతి, **అధ్యక్షులు**: ఎన్. వెంకటనాయుడు,

**ఉపాధ్యక్షులు** : 1. వడ్డాది గోపాలరావు 2. శ్రీమతి కె.ఉమాదేవి,

**కార్యదర్శి** : కొల్లి రామారావు, **ఆర్గనైజింగ్ సెక్రెటరీ–** కె.వి.రమణమూర్తి,

**జాయింట్ సెక్రటరీలు** : 1.శ్రీమతి ఎస్.అనసూయమ్మ 2. ఎన్.వి. విజయలక్ష్మి,

**కోశాధికారి** : డి.వెంకట్రావు,

**ఎగ్జిక్యూటివ్ సభ్యులు** : 1.సత్యం, 2. రాంజీ 3. ఎస్.జగదాంబ, 4. సి.హెచ్.త్రినాద్, 5. ఎమ్.వి.జగదీష్





## ఆంధ్రా బ్యాంకు అక్కౌంటు

బాబా ప్రేమికులు పంపుతున్న జీవిత సభ్యత్వం రూ.1000/– లేదా రూ. 500/–లను ఆంధ్రా బ్యాంకు, గగన్‌మహల్ బ్రాంచి, హైదరాబాద్‌లో ఫ్లెక్సి ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంటులో జమచేస్తున్న సంగతి సభ్యులందరికీ విదితమే.

అయితే, ఆంధ్రాబ్యాంకులో ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీం, ఇటీవల బ్యాంకువారు చేపట్టిన కంప్యూటరైజేషన్ సక్రమంగా పనిచేయడం లేదని, తద్వారా ఆ అక్కౌంటును **క్లోజ్‌చేసుకోవల్సిందిగా** స్థానిక బ్యాంకు ఉన్నతాధికారులు సూచించారు. ఈ మేరకు ఆంధ్రాబ్యాంకులో అక్కౌంటు క్లోజ్ చేయడానికి, తిరిగి ఆ బ్యాంకులో జమ అయిన నగదును మరో జాతీయ బ్యాంకులో ఫ్లెక్సి పిక్స్‌డ్ డిపాజిట్ మాదిరిగా కొత్త అకౌంటు ప్రారంభించడానికి సభ్యులు తమ అభ్యంతరాలు ఏమైనా వుంటే తెలుపవల్సిందిగా ఏప్రిల్ 2009 సంచికలో (పేజి.32) మా మాటలు శీర్షికలో కోరడమైంది.

సభ్యులనుండి ఎటువంటి అభ్యంతరాలురానందున, ఆంధ్రాబ్యాంకు అక్కౌంటును క్లోజ్‌చేసి, అక్కడ జమ అయిన నగదును బ్యాంకర్స్ చెక్ నెంబర్లు. 459426& 27 ద్వారా రూ. 22,944/– & రూ. 1768.66/– అందజేశారు. ( ఆ చెక్కు నకలు ప్రతిని పరిశీలించగలరు).

ఆ నగదు మొత్తాన్ని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి నందు ఇదేమాదిరి ఫ్లెక్సి పిక్స్‌డ్ డిపాజిట్ అక్కౌంటులో (సిల్వర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీం) లో జమచేయడమైంది. అకౌంట్ నెం. 29152





# ఆంధ్రా రెస్ట్‌హౌస్

మెహెరాబాద్‌లోని ఆంధ్రా రెస్ట్‌హౌస్‌లో రెండవ అంతస్థులో 24 x 14 అడుగుల నిడివిలో, కనీస సౌకర్యాలన్నింటితో మొత్తం ఎనిమిది గదుల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించినట్లు కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావు తెలిపారు. ఈ ఎనిమిది గదుల నిర్మాణం ఎనిమిదిమంది బాబా ప్రేమికుల పేరున నిర్మించనున్నామన్నారు. ఒక్కొక్క గది నిర్మాణం కోసం సుమారు మూడు లక్షలు ఖర్చు కాగలదని అంచనా. కాగా, ఆయా బాబా ప్రేమికులు మెహెరాబాద్ విచ్చేసినప్పుడు వారి పేరిటవున్న ఈ గదులను వారి వసతికై కేటాయించడమౌతుంది. వారు మెహెరాబాద్‌లో లేని సమయంలో ఇతర ప్రేమికులకు కేటాయించాలన్నది ప్రతిపాదన.

18 మంది సభ్యులతో ఆంధ్రా రెస్ట్‌హౌస్ సొసైటీని త్వరలో రిజిస్టర్ చేయించనున్నామని శ్రీ రావు తెలిపారు.

ట్రస్ట్‌వారి సహకారంతో రెస్ట్‌హౌస్‌కు నిరంతర మంచినీటి సౌకర్యం ఏర్పడిందన్నారు. కరెంటుకోత సమయంలో ఇన్వర్టర్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం 4000 చదరపు అడుగులతో నిర్మించిన విశ్రాంతి భవనంలో సుమారు 35 మంది స్త్రీ పురుష బాబా ప్రేమికులకు వసతి కల్పించ వీలుంది. మొదటి అంతస్తు పనులు త్వరలో చేపట్టి వాటిని పూర్తి చేయగలిగితే మొత్తం 70 మందికి వసతి సౌకర్యం కల్పించ వీలవుతుంది.

కేవలం వేసవి సమయంలో (మార్చి 15 నుండి మే 26వరకు) బాబావారి దర్శనార్థం విచ్చేసే ప్రేమిక భక్తులకోసం ఏర్పాటు చేసుకున్న ఆంధ్రా రెస్ట్‌హౌస్‌ను, చైర్మన్, మెహెర్‌బాబా ట్రస్ట్, శ్రీ భావూ కల్చూరి, అలాగే పలువురి పెద్దల సూచనలు, ప్రోత్సాహం మేరకు ఇకపై ఏడాది పొడుగూతా -365 రోజులు నిర్వహించవలెనని నిర్ణయించినట్లు శ్రీ రావు తెలిపారు.

జీవిత సభ్యులుగా 33 మంది రూ.25,000/- చొప్పున చెల్లించారన్నారు. నేటి వరకు అందిన విరాళాలు మొత్తం - రూ.24 లక్షలు. భూమి ఖరీదుతో కలిపి అయిన నిర్మాణపు ఖర్చు మొత్తం - రూ.37.35 లక్షలు. కాగా, రూ.13 లక్షలు నిధులు సమకూరవలసి వుంది.

బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో ఈ ప్రతిపాదిత భవిష్య నిర్మాణపు పనులలో విశేషంగా పాల్గొని ఆధునిక పోకడలతో చక్కని ఆదర్శ వసతి భవనం ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీ రావు విజ్ఞప్తి చేసారు.







# మెహెర్ మౌనవాణి

*-తిరుపతి శర్మ, విశాఖపట్టణం*

" When will you break your vow of Silene?"

**BABA:** "There is no vow of Silence. My twelve years of Silence is no ascetic vow, but a period of working in Silence for the spiritual upheaval preceding the manifestation of my universal work. But I shall speak. As the surgeon's knife cuts the matured cataract and restores sight, so when the world is ripe my message shall restore the drooping spirit of the world"

Associated Press of India, Bombay November 23, 1936 The Beloved, Naosherwan Anzar

బాబా అన్నారు. " కొన్ని మీ మాటలలోను, కొన్ని నా భాషలోను, మరికొన్ని మీ, నా భాషలోను మాట్లాడతాను. (తెలియజేస్తాను). భగవంతుడు సర్వస్వతంత్రుడు. ఆయన వాగ్దాన భంగములు చేయగలవాడు. భగవంతుని ప్రశ్నించెడివారు ఎవరు? నియమ నిబంధనలకు అతీతుడు. మౌనప్రారంభములో 1, 1/2 సంవత్సరములు మాత్రమే మౌనమువహింతునని అన్నారు. కాని తన శేషజీవితమంతయు (44 సంవత్సరాలు సుమారు) అఖండమౌనమును వహించి యుండిరి. బాబా మౌనభంగము విషయము భావూ గారిని అడగగా - దానికి వారు ఈ విధముగా చెప్పిరి.

"యాద్ రఖ్ (**याद रख**) Remember . I am not this body" అనే శబ్దము భావూ గారు విన్నట్లు (Audible) చెప్పిరి. అనాహతే శబ్ద ప్రయోగము మనము యోగ శాస్త్రములో వింటూనే ఉన్నాము. అనగా పరిణిత ఆత్మలు భగవంతుని అనాహత్ శబ్దమును విందురు.

అటులనే బాబా వారి మౌనవాణిని వినగలిగిన ఆత్మలు వింటునే ఉంటాయి. ఈ దైవ విధానములో బాబా ప్రేమికులెల్లరు ఎవరెట్టి విధముగా తీసుకొందురో ఎట్టి ఆపత్తి లేదు.



# మెహెర్‌బాబా- మౌనం విశిష్టత

- మల్లిపూడి పనసన్న, మండపేట

భగవంతునికి మానవ జాతిపైగల అపార ప్రేమవలన మెహెర్‌బాబా రూపంలో దివ్య ప్రేమ భూమిపై అవతరించింది. ఆ ప్రేమ స్వభావం మౌనం. మానవజాతిని మేల్కొల్పడానికి మౌనాన్ని ఆయుధంగా ధరించారు. యదార్థ విలువగలిగినవి మౌనంలోనే ప్రసాదించబడి మౌనంలోనే స్వీకరించబడతాయి అన్నారు. మౌనం తాను ఎందుకు పాటించవలసివచ్చింది అనేక వివరణలు యిచ్చారు. ఈ సృష్టిలో మొట్టమొదటిది చిట్టచివరది అయిన ఆదిత్య శబ్దాన్ని మానవజాతికి ఈ అవతారంలో బహూకరించదలిచానన్నారు.

నేను మౌనాన్ని విరమించి ఆదిత్య శబ్దాన్ని ఉచ్చరించినపుడు సృష్టిలోని సమస్త జీవులకు అవి వున్న స్థాయి నుంచి పై మెట్టుకు ఒక త్రోపు యివ్వబడుతుంది. అర్హులైన వారికి ఆత్మానుభూతి కలుగుతుంది. నాకొంగును పట్టుకొన్న వారికి ఆధ్యాత్మిక పురోగమనం, హృదయపు చేవుల తో విన్న వారికి ఆత్మజాగృతి కలుగుతుంది. రాబోయే 700 సంతవ్సరాలలో జరుగబోయే అభివృద్ధికి పునాదులు పడతాయి. భగవంతుని వునికి అందరూ అంగీకరిస్తారు. అందరూ ఒక్కటే అన్నభావన ఏర్పడి జాతి, కుల,మత, దేశ, వర్ణ, వం బేధాలు నశించి వసుదైక కుటుంబం వస్తుంది. నా మౌనమే మాట్లాడలేకపోయనట్లైతే నాలుకతో చేసే వుపన్యాసాలవల్ల ప్రయోజనం ఏమిటి? నామాట విశ్వమంతా వినాలని భగవంతుడు తలచిన తక్షణమే ఆయన నన్ను మౌన విరమణగావించునట్లు చేయగలడు. నేను మౌనాన్ని విరమించినా, విరమించకపోయినా నేను భగవంతుడను. నాకొంగు విడువవద్దు. రెండు చేతులతో గట్టిగా పట్టుకోండి.

బాబా తన తుదిశ్వాస విడిచేముందు బాబా నోటినుండి ఒక శబ్దం వినబడిందని అప్పుడే మౌనవిరమణ జరిగిందని ఏరుచ్ అభిప్రాయం. ఆ దివ్యపదము బాహ్య చెవులకు వినబడదని కదా బాబా చెప్పారు. బాబా మాటలు అమోఘములు, తప్పక జరిగితీరుతాయి. ఎప్పుడు? ఎక్కడ? ఎలా? మనకు తెలియదు. బాబా మౌనవిరమణ జరిగిందా? ముందు ముందు జరుగుతుందా? లేక మానవాళిని తనవైపు ఆకర్షించడానికి లేక ఈప్రపంచదృష్టిని తనవైపు తిప్పుకొని అవతార కార్యక్రమం నెరవేర్చుకున్నాడా? కాలమే సమాధానం చెప్పాలి. మానవహృదయాలు ప్రేమతో నింపబడతాయి. లోకకళ్యాణం జరిగి తీరుతుంది. మౌనవిరమణతో మనకు పనిలేదు. బాబాను అధికాధికంగా ప్రేమించడమే మనకర్తవ్యం. మౌనావతారుని ప్రేమికులుగా జూలై 10న మౌనం పాటించడం మన విధి. ●





# బాబా మండలి ప్రేమికుల మౌనం

-ఎ. ఎస్.జగన్నాథ్, హైదరాబాద్

మౌనంగా ఉండడం అంటే మజాకా కాదు. అది చాలా కష్టమే.

ప్రతి సంవత్సరం జూలై 10వ తేదీనాడు ప్రతి బాబా ప్రేమికుడు మౌనం అవలంబించి ఆ రోజంతా అంటే 9వ తేదీ అర్థరాత్రి నుండి 10వ తేదీ అర్థరాత్రి వరకు మౌనం పాటిస్తారు.

మండలివారికి కూడా ఒక్కొక్కప్పుడు వారికి మౌనం పాటించడం కష్టమయ్యేది.

మనలాగే వారు కూడా...ఏవో పొరపాట్లు చేస్తుండేవారు. కాకి ఒకటే గోలగా అరుస్తూంటే "హుష్! కాకీ!" అని దాన్ని తోలేందుకు పోయి.....అయ్యో ... ఈ రోజు మౌనం కదా అని నాలిక కరుచుక్కు సందర్భాలు...

ఆలీషా అనే ఒక మస్తు వచ్చి "ఏమిటి ఈ వేళ మాట్లాడకుండా కూర్చున్నావు?" అని డా॥ నీలుని అడిగితే, వెంటనే డా॥ నీలు – "ఈరోజు మేము మాట్లాడకూడదుగా!" మౌన దినం అని జవాబివ్వడం.....ఇలా వారూ మౌనంతో ఇక్కట్లు పడ్డారని వినికిడి.

పళ్ళు విడదీయకుండా ప్రక్కనించి మాట్లాడవచ్చునని ఒకరి అభిప్రాయం కాగా – కేటీ నోరు విప్పకుండా ముక్కుతో శబ్దాలు చేస్తూ నౌకర్లతో మాట్లాడేదట.

మెహెరా తల్లి దౌలత్‌మాయి జీవితం అంతా బాబా కోసమే గడిపింది. బాబా ఆజ్ఞ ప్రకారం ఆమె 20 సంవత్సరాలు ఆమె చనిపోయేవరకు మౌనంగా ఉండిపోయింది.

బాబాకు చిన్నప్పటి స్నేహితుడు, శిష్యుడయిన గుస్తాద్‌జీ, బాబా ఆజ్ఞ ప్రకారం మౌనంగానే ఉన్నాడు. 27 సంవత్సరాలు ఆమరణాంతం అలా మౌనంగానే గుస్తాజీ వున్నారు. ఏదేని అభిప్రాయం వ్యక్తం చేయడానికి ఆయన శబ్దం చేసేవాడు.

దౌలత్‌మాయిని, గుస్తాద్‌జీని మౌనంగా జీవితాంతం ఉండమని బాబా ఆదేశించారు. ఇందుకు ఏదో బలీయమైన కారణం ఉండిఉంటుందని, అది వారియొక్క ఆధ్యాత్మిక ప్రగతికి సంబందించివుంటుందని మండలి ప్రేమికుల అభిప్రాయం.

మెహెర్‌బాబా మౌనం ప్రారంభించే ముందు ఉపాసనీ మహరాజ్ **"మౌనం ప్రారంభించ వద్దు. దీనివల్ల నీవు చాలా బాధపడతావు'**, అని బాబాతో అంటే బాబా "అవును. నేను బాధపడటానికే పుట్టాను" అన్నారు. ●

# మెహెర్‌బాబా శతకము

*- సామలరాజమల్లయ్య (సిరిసిల్ల)*

సీ॥ నీ ధ్యాన నిరతులై నినుగొల్చువారలు
నీ ప్రేమ పాత్రులు నీకు ప్రియులు
నీ పాద సేవకై నిలిచిన వారలు
నీకు విధేయులు నీకు ప్రియులు
నీ నామ సుధగ్రోల నినుగోరువారలు
నీ నిజ భక్తులు నీకు ప్రియులు
నీ దర్శనేచ్ఛులై నిను జేరు వారలు
నీకు సన్నిహితులు నీకు ప్రియులు
నీవు గాకుండ జగమున నిలుచునెవడు?
నీవె సర్వమై యుండగ నిత్యుడెవడు?
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

సీ॥ భౌతికాధ్యాత్మిక బాధలనుభవింతు
వాత్మ సంతానమ్మునాదుకొనగ
విజ్ఞాన దీపమై వెలుగుచు నుందువు
అజ్ఞాన తిమిరమ్ము నవల ద్రోయ
వైతాళికుండవై వచ్చుచునుందువు
మేదిని జనులను మేలు కొలుప
అవతారివై నీవు అరుదెంచుచుందువు
ఉర్విజనుల నెల్లనుద్ధరింప
ఇట్టి నీ లీలలెన్నగ నెవరి తరము?
పట్టు కొందును నీపాద పద్మములను
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

**- సశేషం**





# జీవిత సభ్యత్వం

## 2009 మే - జూన్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | మే 09 | వి.కె.అశోక్ కుమార్, సికింద్రాబాద్ | రు. 1000.00 |
| 2. | మే 09 | ఎమ్. వరలక్ష్మి, చిత్తూరు | రు. 1000.00 |
| 3. | జూన్ 09 | వై.వి.వి.సత్యనారాయణ, హైదరాబాద్ | రు. 1000.00 |
| 4. | జూన్ 09 | ఎ. నరసింగరావు, భువనేశ్వర్ | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 4,000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,
యాప్రాల్, ప్లాట్ నెం.32, బాబాస్ హౌస్,
జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087,
ఫోన్: 99595-53218.**

# ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్

**ఫోన్: 0241- 2548544**

ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్‌లో భోజన వసతిలకోసం రోజు మొత్తానికి రూ. 70 /- చొప్పున వసూలు చేయాలని నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మొత్తంలో - భోజనం (లంచ్ & డిన్నర్), టీ (ఉ. 6-6.30), తిరిగి బ్రేక్‌ఫాస్ట్ & టీ (ఉ.8-9) లభిస్తాయి.